సూర్య
అనంతపురం జిల్లా | శ్రీ సత్యసాయి జిల్లా
సోమవారం | 18 డిశంబరు 2023 | పేజీలు 9

# ఘోర రోడ్డు ప్రమాదం..



**– అక్కడికక్కడే ముగ్గురు కర్ణాటక వాసుల మృతి**
**– ప్రాణాలు దక్కించుకున్న మరో వ్యక్తి**

అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : అనంతపురం నగర శివారులో తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ముగ్గురు కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారు అక్కడికక్కడే మృతి. మరో వ్యక్తికి గాయాలయ్యాయి. గాయాలు అయిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాల్లోకి వెళితే... అనంతపురం రూరల్ చిన్నంపల్లి క్రాస్ సమీపంలో బండల లోడుతో వెళుతున్న లారీ టైరు పంచర్ కావడంతో రోడ్డు పక్కన ఆపివేశారు. తెల్లవారుజామున 3 గంటల సమయంలో

మిగతా 2లో

## ధర్మవరం టౌన్ ప్లానింగ్ విభాగంలో
# అవినీతి కంపు..!




- పట్టణవాసులపై పడి పీకుతున్న తిమింగలాలు
- ప్రతి అనుమతి దరఖాస్తుకు రేటు పెట్టి వసూళ్లు
- నిబంధనల మేరకు కట్టడాలు జరిపినా కప్పం కట్టాల్సిందే
- మామూలు ఇస్తే హై టెన్షన్ వైరు కింద అయినా ఓకే
- ఆ అధికారి చేతివాటం వెనుక కొందరు సర్వేయర్లు కీలకపాత్ర
- ఆ శాఖ నెలవారి అక్రమార్జన రూ.50 లక్షల పై మాటే
- నిత్యం ధర్మవరం మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి తంతు

**ధర్మవరం, మేజర్ న్యూస్ :** ధర్మవరం మున్సిపాలిటీ ప్లానింగ్ విభాగం అవినీతికి కేరాఫ్ గా నిలుస్తోంది. నిత్యం అక్రమ సంపాదనకు అలవాటు పడిన ఆ కార్యాలయం అవినీతిలో బుసలు కొడుతుందని చెప్పొచ్చు. వీరి అవినీతి మితిమీరిపోతున్న ప్రశ్నించే వారే లేకపోవడం తో వారు ఆడిందే ఆట పాడిందే పాటగా అక్కడ తయారయింది. ఇల్లు, మరుగుదొడ్లు నిర్మాణాలు జరపాలంటేనే ఆ కార్యాలయ అధికారి పెట్టే ఇబ్బందులు, బెదిరింపులు తట్టుకోలేక కొందరు నిర్మాణాలే ఆపేసుకోవాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. అంతో ఇంతో ఇచ్చుకొని నిబంధనలు మేరకు అనుమతులు తెచ్చుకోవాలనుకున్న లబ్ధిదారులు వారు పెట్టే కండిషన్లు మరింత శోభకు గురిచేస్తుంది. ప్రతి నిర్మాణ అనుమతికి మామూళ్ళ రూపంలో లక్షలు డిమాండ్ చేయడం చెప్పినట్లు చెల్లించుకోకపోతే ఏవో ఒక నిబంధనలు చూపిస్తూ నిర్మాణాలు కట్టనీయకుండా ఆపేస్తుండడం మరింత ఆవేదనకు గురిచేస్తుంది. నిర్మాణాలు అర్ధాంతరంగా ఆపుకోలేక అడిగినంత ఇచ్చుకొని మిగిలిన పనులను పూర్తి చేసుకోవాల్సిన పరిస్థితి పట్టణవాసుల్లో నెలకొంది. అడిగినంత ఇచ్చుకుంటే రోడ్లు ఆక్రమించుకున్న హై టెన్షన్ వైర్ కింద నిర్మాణాలు సాగించిన నడిరోడ్లపై మరుగుదొడ్లు నిర్మించిన నిబంధనలు అక్కడ ఏవీ కనిపించవు. అందుకు ఒక్క ప్రధాన కారణం అడిగినంత ఇచ్చుకోవడమే. ఒక విధంగా చెప్పాలంటే టౌన్ ప్లానింగ్ విభాగంలో కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు మామూళ్ళ మత్తులో తూలుతున్నారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. అంతెందుకు అడిగినంత ఇచ్చుకొని ఎటువంటి అనుమతులు తీసుకోకపోయినా నిర్మాణాలు చక చకా సాగించిన వారు లేకపోలేదు. ఆ అధికారి అవినీతికి ఓ



చిరుద్యోగితో పాటు కొందరు లైసెన్స్ సర్వేయర్లు భాగస్వాములు కావడంతో ఆ అధికారి తమ చేతికి అవినీతి మట్టి అంటకుండా చాకచక్యంగా జనాల సొమ్మును దర్జాగా దోచేస్తున్నారన్న విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. సాధారణంగా ఒక సెంటు లోపు నిర్మాణాలు సాగిస్తుంటే అందుకు ఎటువంటి అనుమతులు అక్కరలేదని మునిసిపాలిటీ గెజిట్ చెబుతోంది. వాటన్నిటికీ పాతరేసిన అధికారి వారిని కూడా ఏదో విధంగా ఇబ్బందులు పెట్టి డబ్బులు డిమాండ్ చేస్తూ భారీ ఎత్తున గుంజుతుండడంతో మున్సిపాలిటీలను కొందరు ముక్కున వేలేసుకునే పరిస్థితి అక్కడ తలెత్తుతోంది. ఇలా ప్రతి పనికి రేటు పెట్టి ప్రతి నెల 50 లక్షలు పైగా నిర్ధాక్షిణ్యంగా ఇంటి నిర్మాణదారుల నుండి వసూళ్ల పర్వానికి దిగుతుండడంతో నిర్మాణంలో అయ్యే ఖర్చు లో 20 శాతం అనుమతుల పేరుతో సమర్పించుకునే పరిస్థితి ధర్మవరం

మిగతా 5లో

# నామాలలో భూమి ఆక్రమణ..

**– ప్రజా ప్రతినిధి అండదండలతో అధికార పార్టీ నాయకుల దౌర్జన్యం**
**–పట్టించుకోని రెవెన్యూ అధికారులు – చోద్యం చూస్తున్న పోలీసులు**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాలోని చెన్నేకొత్తపల్లి మండలం నామాల గ్రామంలో అధికార పార్టీ నాయకుల అండదండలతో ప్రజా ప్రతినిధి ప్రోత్బలంతో స్థానిక నాయకులు గ్రామానికి చెందిన 63 ఏళ్ల వయస్సు ఉన్న వృద్ధురాలి భూమిని ఆక్రమణ చేసి పబ్బం గడపాలని దౌర్జన్యానికి దిగారు. బాధితురాలి పక్షాన నిలవాల్సిన రెవెన్యూ అధికారులు లంచాలకు అలవాటు పడి దౌర్జన్యానికి పాల్పడుతున్న వారికి అండగా నిలబడి బాధితులపై దౌర్జన్యానికి నిదర్శనం ఈ అంశం. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. సత్య సాయి జిల్లాలోని చెన్నేకొత్తపల్లి మండలం నామాల గ్రామానికి చెందిన కురుబ పెద్దక్క



కు1986వ సంవత్సరంలో సర్వే నంబర్ 172/2 బీలో నాలుగు ఎకరాల భూమిని ప్రభుత్వం అందించింది. దీనికి సంబంధించి డీ కేటి పట్ట, పట్టాదారు పాసుపుస్తకం, టైటిల్ డీడ్, రెవెన్యూ లెక్కల ప్రకారం అన్ని

మిగతా 2లో

## శ్రీ సుగ్గులమ్మ దేవి ఆలయాన్ని
# ప్రారంభించిన ప్రభుత్వ విప్ కాపు

**– ఎమ్మెల్యేకు ఘన సన్మానం చేసిన సిద్దాపురం గ్రామ ప్రజలు**

**డి హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హెచ్ సిద్దాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సుగ్గులమ్మ దేవి ఆలయాన్ని రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు, హెూమం, మంగళ హారతులు తదితర ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్

మిగతా 2లో



ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి కు ఘన సన్మానం చేస్తున్న దృశ్యం

# రైతు సంఘం జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

శింగనమల మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయములో ఏపీ రైతు సంఘం శింగనమల నియోజకవర్గ మహాసభలు మదుయాదవ్ అధ్యక్ష తన ఆదివారం నిర్వహించా రు. ముఖ్య అతిథులుగా రైతుసంఘము జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ సి. మల్లికార్జున, జిల్లా ప్రధాన



కార్యదర్శి డి చిన్నప్ప యాదవ్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు బి గోవిందు, సిపిఐ శింగనమలనియోజకవర్గం కార్యదర్శి టి.నారాయణస్వామి పాల్గొని మాట్లాడుతూ
నిత్యం రైతు సమస్యల పైన అంధ్రప్రదేశ్ రైతుసంఘంపోరాటాలలో అగ్రభాగాన ఉందన్నారు. కేంద్రమునకుగత12తారీఖు కరువు బృందం రావడము జరిగింది అందుకోసం ఏపీ రైతుసంఘము జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతు సమస్యల పైన ఒక వినతి పత్రం కూడా కరువుబృంధానికి అందజేయడముజరిగింది జిల్లామహసభలుఈనెల 29 తారీఖు అనంతపురములోని బి జి ఆర్ కళ్యాణమండపములో జరుగుబోతున్నాయి.అమహసభలలో జిల్లా వ్యాప్తంగా ఉన్నసమస్యలు గుర్తించి మహాసభలలో రైతాంగ తీర్మానాలు ఆమోదించుకొని రైతు సంఘం మహాసభలలో ఉద్యమ కార్యచరణ ప్రకటించబోతున్నాం అందుకోసం జిల్లా కేంద్రంలో డిసెంబర్ 29న జిల్లా మహాసభలు జరగబోతున్నాయి అందుకోసం మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. జిల్లా రైతు సంఘం నాయకులుశివారెడ్డి,చేనేతకార్మికసంఘము జిల్లా సబ్ కమిటీ మెంబర్ చేనేతమధు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యం : ఎంపీడీఓ

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని. గోవిందం పల్లి అర్.కొత్తూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఎంపీడీఓ తేజ్యోష్ణ ఆధ్వర్యంలో ఆదివారం వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా స్పెషల్ ఆఫీసర్ శ్రీదేవి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించేందుకు అన్నీ పంచాయతీలలో ఈ వికసిత్ భారత సంకల్ప యాత్ర నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం కార్యక్రమాన్ని రూపొందించిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించడమే



ప్రధాన లక్ష్యంగా వికసిత భారత్ సంకల్పయాత్ర నిర్వహిస్తునట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోవిందం పల్లి సర్పంచు రామలక్ష్మి , గోవిందం పల్లి ఎంపీటీసీ సభ్యులు అర్. కొత్తూరు ఉపసర్పంచ్ ,వైద్యాధికారులు ,మండల స్థాయి అధికారులు వికసిత సంకల్ప యాత్ర కోఆర్డినేటర్ సాయి నాథ్ రెడ్డి, డ్రోన్ పైలెట్ నాగేశ్వర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు. ఆర్. కొత్తూరు పాఠశాల విద్యార్థినిలచే కల్చరల్ ఆక్టివిటీస్ నిర్వహించడం బహుమతులు ప్రధానం చేశారు.

# బిజెపి మండల కార్యవర్గ సమావేశం

తాడిపత్రి మేజర్ న్యూస్: బిజెపి మండల కార్యవర్గ సమావేశం తాడపత్రి పట్టణంలోని ఎన్టీఆర్ కమ్యూనిటీ ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పీవీ ప్రతాపరెడ్డి, కర్నూలు జిల్లా ఇన్చార్జ్ జంగం రెడ్డి అంకల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లి వివరించాలన్నారు. భారతీయ జనతా పార్టీ మరోసారి అధికారంలోకి తెచ్చే విధంగా నాయకులు, కార్యకర్తలు కలసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పట్టణంలో ఎక్కడ చూసినా చెత్తాచెదారం, అండర్ డ్రైనేజీ సమస్యతో ప్రజల అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. అధికారులు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడకుండా మున్సిపల్ అధికారులు స్పందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సింగరి లక్ష్మీనారాయణ ,తాడిపత్రి నియోజకవర్గం కన్వీనర్ రంగనాథరెడ్డి ,ఓ బి సి మోర్చా రాయలసీమ ఇన్చార్జ్ రామాంజనేయులు, ఎస్సి మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు మందల శివ ,కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి బాల కంబగిరి , జిల్లా గ్రంథాలయ కన్వీనర్ పోతుల గంగాధర్ యాదవ్,రాష్ట్ర సోషల్ మీడియా కో కన్వీనర్ వృద్ధి నాథ్ రెడ్డి, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణ మోహన్, పట్టణ ఉపాధ్యక్షులు భీమలింగేశ్వర రెడ్డి, వెంకటసుబ్బయ్య,పట్టణ కార్యదర్శులు గంగయ్య, నందగోపాల్,.నాగరాజు,మహిళా మోర్చ జిల్లా కార్యదర్శి పద్మావతి, చెన్న రంగనాయకులు,మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు విజయలక్ష్మి , ఓ బి సి మోర్చా పట్టణ అధ్యక్షులు నాగరాజు ,OBC మోర్ఛ పట్టణ ప్రధాన కార్యదర్శి రాధ కృష్ణ ,%ూ% మోర్చ పట్టణ అధ్యక్షుడు ఆవుల సురేష్ కుమార్, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు ఈశ్వర్ రాజు ,యువ మోర్చ పట్టణ ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు రాజారెడ్డి, మోర్ఛ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసులు మైనారిటీ మోర్చా పట్టణ అధ్యక్షుడు రజాక్, భారతీయ జనతాపార్టీ నాయకులు పాల్గొన్నారు.



# శ్రీ సుగ్గులమ్మ దేవి ఆలయాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ కాపు

మొదటి పేజీ తరువాయి

కాపు రామచంద్రారెడ్డి దేవి ఆలయాన్ని ప్రారంభించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తాధులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట అనంతరం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ ఆధ్యాత్మిక చింతలోనే మానవునికి ప్రశాంతత కలుగుతుందని గ్రామ ప్రజలు గత 15 సంవత్సరాల నుండి ఆలయ నిర్మాణ కొరకు చాలా కష్టాలు ఎదురు చూశారన్నారు. ఈ గ్రామంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన దేవి ఆలయాన్ని ప్రారంభించడంతో నా జన్మ ధన్యమైంది అన్నారు. ఈ ఆలయ ప్రారంభోత్సవానికి ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనడం విశేషం. సిద్దాపురం గ్రామంలో దేవీ నామస్మరణం మారుమోగడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వన్నూరు స్వామి, మార్కెట్ యార్డ్ చైర్మన్ భోజరాజు నాయక్, తొండ వెంకటేశులు, ఓబులాపురం సర్పంచ్ మల్లికార్జున,



విజయ్ గౌడ్, రాళ్ల తిమ్మారెడ్డి, హనుమంత్ రెడ్డి, నాగ, గొల్ల సురేష్, నల్ల బండ్లు వన్నూరప్ప, బిసి నాయకులు పులకుర్తి చంద్ర, కళ్లెం నాగరాజు, వైసీపీ నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నామాలలో భూమి ఆక్రమణ..

మొదటి పేజీ తరువాయి

హక్కులు ఆమెకే ఉన్నాయి. దీనికి సంబంధించి ధర్మవరంలో ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో ఆమె రుణాన్ని పొంది దానిని చెల్లిస్తోంది. దీనిపై అధికార పార్టీకి చెందిన నాయకులు కన్నేసి బుర్ర శ్రీనివాసరెడ్డి, బి కృష్ణారెడ్డి, బి వెంకట రామిరెడ్డి, బి రామన్న, బి రమాదేవి అనే వారు ఆమెను బెదిరించి భూమిని అక్రమంగా దక్కించుకోవాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఆమెకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాన్ని కూడా రద్దు చేసేందుకు వెనుకాడలేదు. రెవెన్యూ అధికారుల మాయాజాలంతో కాసులకు కక్కుర్తి పడి దానిని రద్దు చేసేందుకు వారు వ్యవహరించారు. దీంతో ఆమె కోర్టును ఆశ్రయించి సంబంధిత భూమికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు తన దగ్గర ఉన్నాయని కోర్టుకు వివరించారు. దీనికి సంబంధించి ఆమె ధర్మవరం జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో కేసు నెంబర్ 08265/20 కేసు కూడా వేసింది. దీనికి సంబంధించి కోర్టు ఇంజక్షన్ ను కూడా మంజూరు చేసింది. ఈ అంశానికి సంబంధించి 2014లోనే సంబంధిత వ్యక్తులు ఆ భూమిని కాజేయాలని అక్రమంగా భూమిలోకి వచ్చారు. ఆనాడు కోర్టును ఆశ్రయించగా 90/2014 దీనిపై సర్వహక్కులు ఆమెవేనని పోలీసుల సమక్షంలో తాము ఇకమీదట వెళ్ళమని కోర్టు సమక్షం లో చెప్పారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వారి వక్రబుద్ధి మళ్లీ మారింది. అధికార పార్టీ అండదండలు చూసుకుని ఒక్కసారిగా స్థానిక అధికార పార్టీ ప్రజా ప్రతినిధి ప్రోత్భలంతో భూమిని ఆక్రమించుకోవాలని కుట్ర పన్నారు. దీనికి సంబంధించి ఐ ఏ నెంబర్ 114/2020 లో ఐ ఎ నెంబర్ 321/2019 కేసును ఓ ఎస్ నెంబర్ 265/2019 దీని ప్రకారం ఆమెకు పోలీస్ స్టేషన్ అధికారికి ఉత్తర్వులను అందించారు.

### బాధితురాలికి న్యాయం జరిగేనా

అధికార పార్టీ అండదండలతో ప్రజాప్రతినిధి ప్రోత్భలంతో గ్రామానికి చెందిన వారు అభాగ్యురాలైన కురుబపెద్దక్క కు సంబంధించిన భూమిని కాజయాలని చూస్తున్నారు. దీంతో ఆమె గత నాలుగున్నర ఏళ్లుగా అష్ట కష్టాలు పడుతోంది. రెవెన్యూ పోలీసు అధికారులను ఆశ్రయించిన కనీసం ఆమెకు ఎలాంటి న్యాయం జరగకపోవడం పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి సంబంధించి ఆమె గతంలో పోలీసులను రెవెన్యూ అధికారులను ఆశ్రయించారు అయినా ఆమెకు ఎలాంటి న్యాయం జరగలేదు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని ఆమెకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

### రెవెన్యూ అధికారుల తప్పుదోవ

ఈ అంశానికి సంబంధించి గతంలో ఆర్డిఓ గా వ్యవహరించిన తిప్పే నాయక్ ఈ అంశాన్ని పూర్తిగా తప్పుదోవ పట్టించాలని రాజకీయ నాయకుల కనుసన్నలలో ఈ వ్యవహారాన్ని పూర్తిగా తప్పుదోవ పట్టించారు. వాస్తవంగా ఉన్న సర్వే నంబర్ను కాదని ఇతర 172-3 డీ సర్వే నంబర్ తో తప్పుడు పట్టాలను సృష్టించి వారికి అందించాలని చర్యలు తీసుకున్నారు దీంతో హక్కుదారైనా ఆమెను కాదని ఇతరులకు భూమిని ధారాదత్తం చేయాలని ఈ వ్యవహారాన్ని కొనసాగించినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. దీంతో బాధితురాలు హైకోర్టును ఆశ్రయించి దానిని క్యాన్సల్ చేశారు. తనకు సంబంధించిన భూమిని ఇతర సర్వే నంబర్ జోడించి వారికి ధారాధత్తం చేసేందుకు కుట్ర పన్నారని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేస్తోంది.

### పోలీసు ప్రొటెక్షన్ ఇప్పటికైనా అందిస్తారా

ఈ భూమి అంశానికి సంబంధించి రాజకీయ నాయకుల ప్రోత్భలం అధికార పార్టీ నేతల అండదండల నేతృత్వంలో ఈ అంశానికి సంబంధించి ఇంజక్షన్ అపిల్ ఆధారంగా 114/2023 ఆమెకు పోలీస్ ప్రొటెక్షన్ ను అందించాలని సూచించారు. ఈ అంశంలో అధికార పార్టీ నేతల భయంతో పోలీసు ప్రొటెక్షన్ అందించకుండా ఆమెను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారు. అందించాలని నివేదికలు ఉన్న ఎందుకు అందించడం లేదో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా పోలీసులు ఆమెకు పూర్తిస్థాయిలో ప్రొటెక్షన్ను అందించాలని ప్రజలు కోరుతున్నారు.

**భూమికోసం ఎంత దూరమైనా పోతాం**

**కురుబ పెద్దక్క, బాధితురాలు**



తమకు సంబంధించిన భూమిని ఇతరులు దౌర్జన్యంగా కబ్జా చేసుకునేందుకు చూస్తున్నారు. తమకు చెందిన భూమిని దక్కించుకునేందుకు తాము ఎంత దూరమైనా వెళ్తాం. 2014 నుంచి భూమి కోసం పోరాడే పరిస్థితి ఏర్పడింది. గతంలో ఎలాంటి అవాంతరాలు సృష్టించమని చెప్పి తిరిగి తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వారికి అధికారులు రాజకీయ అండదండలు ఉండడంతో ఇలా వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది.

# ఘోర రోడ్డు ప్రమాదం..

మొదటి పేజీ తరువాయి

అనంతపురం నుంచి కళ్యాణదుర్గం వెళుతున్న ఖాళీ ఐచర్ వాహనం వేగంగా వచ్చి ఆగివున్న లారీ వెనుక వైపు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఐచర్ వాహనంలో ఉన్న నలుగురు వ్యక్తుల్లో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా సుభాష్ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గాయాలు అయిన వ్యక్తి ని పోలీసులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతులు కర్ణాటకకు చెందిన హిరియారు ప్రాంతానికి వారిగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటన పై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.







# తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

**-అవసరమైన చోట సిస్టం ట్యాంకుల ఏర్పాటు.**
**-ఇప్పటికే పలు వార్డుల్లో దాదాపు 100 ట్యాంకుల ఏర్పాటు.**
**-లక్ష్మీ నరసింహ స్వామి కాలనీలో బోర్ వెల్ సిస్టం ట్యాంకు ఏర్పాటుకు భూమి పూజ.**
**-ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత**



**ఉరవకొండ,మేజర్ న్యూస్ :** స్థానిక మేజర్ పంచాయతీ పరిధిలో పలు వార్డుల్లో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ మీనుగ తెలిపారు. ఆదివారం స్థా నిక లక్ష్మీ నరసింహ స్వామి కాలనీ మసీదు వెనుక భాగంలో రూ 1.20 లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న బోర్వెల్ సిస్టం ట్యాంకు కు వార్డు సభ్యులు, వైకాపా పార్టీ శ్రేణులతో కలిసి సర్పంచ్ మీనుగ లలిత భూమి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇప్పటికే తీవ్రమైన తాగునీటి సమస్య నెలకొన్న పలు వార్డుల్లో 80 కు పైబడి బోర్వెల్ సిస్టం ట్యాంకులు ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. తాగునీటి సమస్య గుర్తించి, అక్కడ అవసరమైన సిస్టం ట్యాంకుల ఏర్పాటు కు చర్యలు చేపడతామన్నారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సమస్య పరిష్కారానికి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకుని, పట్టణ ప్రజలకు ఎలాంటి తాగునీటి ఎద్దడి లేకుండా తమ వంతు కృషి చేస్తామని సర్పంచ్ మీనుగలలిత పట్టణ ప్రజలకు భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు బసవరాజు, స్థానిక వార్డు సభ్యులు ముస్లిన్ సాబ్, నాయకులు జోగి భీమప్ప, హనుమంతు, జిలాన్, ప్రభుత్వ పాఠశాల చైర్మన్ శర్మాస్, మైనుద్దీన్, రామకృష్ణ, అరే రాజా, తాజు, డీలర్ శర్మాస్, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి





**-అఖిల భారత పెన్షనర్ల దినోత్సవ వేడుకల్లో జిల్లా నేతలు**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వం నుంచి పెన్షనర్లకు న్యాయంగా రావాల్సిన అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించాలని జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పెద్దనగౌడ్, ప్రధాన కార్యదర్శి శీలా జయరామప్ప డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని లలిత కళాపరిషత్ హాలులో అఖిల భారత పెన్షనర్ల దినోత్సవ వేడుకలు జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిధులుగా ఖజనా శాఖ డి.డి సరళా విజయం కుమారి, అవిభక్త ఏపీ ఎన్జీవో అసోసియేషన్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పాలంకి సుబ్బారాయన్, రిటైర్డ్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ గోవింద రాజులు,రిటైర్డ్ డిఆర్వో రఘునాథ్ హాజరయ్యారు. తొలుత పెన్షనర్ల పితామహులు నకారా చిత్ర పటానికి పుష్ప మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పెన్షనర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పెద్దనగౌడ్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలనుండి నెల మొదటి వారంలో పెన్షన్ రాకపోవడం వల్ల పెన్షనర్స్ చాలా ఇబ్బందులు ఎదురుకొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 185 నెలల డీఆర్ బకాయిలు, 11పీఆర్సీ బకాయిలు సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్నాయన్నారు. ప్రభుత్వం పెన్షనర్స్ ను ఇబ్బందికి గురి చేయడం సమంజసం కాదని, వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శీలా జయరామప్ప పెన్షనర్ల నుండి ప్రతి నెలా రూ.225, రూ. 300 ప్రకారం పెన్షన్ నుండి మినహాయించుకొని ... ప్రభుత్వం పెన్షనర్స్‌కు ఈహెచ్ఎస్ (ఎంప్లాయిస్ హెల్త్ స్కీం) కార్డు ద్వారా ఉచిత వైద్య సేవలు ఏ మాత్రం అందించడం లేదన్నారు. సరైన వైద్యం కొరకు లక్షలాది రూపాయలు తమ చేతి గుండా ఖర్చు చేసుకొని మెడికల్ రియింబర్స్మెటంట్ బిల్లులు క్లెయిమ్ చేసుకొంటే నెలలు, సంవత్సరాలనుండి సదరు బిల్లులు మంజూరు కావడం లేదని వాపోయారు. అనంతరం పెన్షనర్స్ జిల్లా సంఘం ఆర్థిక పురోగతికి జిల్లా ఉపాధ్యక్షులు ను. తిప్పన్న రూ.50వేలు, సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి రూ.10వేలు, ఈ సి మెంబెర్ నాగరాజేశ్వరి రూ.10వేలు చెక్కులు అధ్యక్ష, కార్యదర్శులకు అందచేశారు. అనంతరం 75సంవత్సరాలు నిండిన దాదాపు 100 మంది పెన్షనర్లను సన్మానించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి దాదాపు 900మంది పెన్షనర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ఆర్గనైసింగ్ సెక్రటరీ ప్రభాకర్, సంఘ కార్యవర్గ సభ్యులు కలందర్, రామకృష్ణ, ప్రభాకర్, డేనియల్ ప్రభాకర్, మహమ్మద్, తిప్పన్న, నారాయణ, క్రిష్టప్ప, జయరాం, పుల్లప్ప, నారాయణ స్వామి,సత్యనారాయణ, సూర్యనారాయణ, అనంతయ్య, సావిత్రి దేవి, ఆదిలక్ష్మి, పాల్గొన్నారు.

## విద్యార్థికి రూ.5వేలు ప్రోత్సాహక బహుమతి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని యశోద కాన్సెప్ట్ స్కూల్లో ఆదివారం టార్గెట్ బాల్ ఛాంపియన్ చిప్ 2023-2024 పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిధిగా వెళ్ళిన ముక్కోటి అంబిక సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దంపెట్ల శివ హాజరయ్యారు. పోటిలల్లో ధర్మవరం యశోద స్కూల్ చెందిన హర్ష వర్ధన్ జాతీయ టార్గెట్ బాల్ పోటీలు లో సెకండ్ ప్లేస్ సాధించగా, ఆ విద్యార్థికి యువత ఎంకరేజ్ మెంట్ గిఫ్ట్ కింద ముక్కోంటి అంబికా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దంపెట్ల శివ రూ.5వేలు అందచేశారు. తరువాత పోటీల లో గెలుపొందిన క్రీడాకారులు లకు బహుమతులు బహుకరించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన టార్గెట్ బాల్ అసోసియేషన్ సభ్యులను చైర్మన్ సన్మానించారు ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ ఎం.పృద్విరాజ్ ,హ్యాండ్ బాల్ సెక్రటరీ శివశంకర్,టార్గెట్ బాల్ బొగ్గు రవి,ఏలుకుంట్ల మాజీ సర్పంచ్ సాకే శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ జిల్లాల టార్గెట్ బాల్ కోచ్ లు పాల్గొన్నారు.

## రేమా చర్చిలో సపోజ్ క్రిస్మస్ వేడుకలు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని కళాకారుల కాలనీలో ఉన్న రేమా చర్చిలో సపోజ్ క్రిస్మస్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య ప్రసంగీకులు రెవరెండ్ జాన్ మోజేష్ క్రిస్మస్ దైవ సందేశాన్ని వినిపించారు. యేసు ప్రభువు లోక రక్షకుడని, ఆయనను ఆశ్రయించి నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికి మేలు చేస్తారని తెలిపారు. క్రీస్తు జన్మదిన అనేకులు నలుమూలల నుంచి ప్రజలు వచ్చి దైవ ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లుద్వారక,సారిక, పాస్టర్ మనషే, ఝాన్సీ ,కోమల తదితరులు పాల్గొన్నారు.



## శుభకార్యమునకు హాజరైన వెన్నపూస



**చెన్నేకొత్తపల్లి,మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో జరిగిన శుభకార్యమునకు ఉమ్మడి అనంతపురం జిల్లా మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్, వైసీపీ యువ నాయకుడు వెన్నపూస రవీంద్ర రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు





**గార్లదిన్నె మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని కురువులు ఐకమత్యంగా కనకదాసు జయంతిని ఆదివారం ఘనంగానిర్వహించారు. మండల కేంద్రంలోని డ్యాం రోడ్డు సమీపంలోని కనకదాస విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లింగమయ్య, తాళ్ల నారాయణ, బ్యాళ్లఈశ్వరయ్య, జానకొండ పాండు, బుల్లె ఈశ్వరయ్య,అర్లే రామలింగ, తాళ్ల వీరనారప్ప, బ్యాళ్ల వెంకట, చామంతుల ఈశ్వరయ్య, గంజి శీన, సోము, నాగేంద్ర, గార్లదిన్నె గ్రామ కురుబ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు

## గుంతకల్లు బ్రాంచ్ కాలువకు సాగు నీరు అందించాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** గుంతకల్లు బ్రాంచ్ కాలువకు తక్షణమే సాగునీరు అందించాలని జిల్లా రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సి. మల్లికార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి డి చిన్నప్ప యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.జి బి సి కాలువ కింద దాదాపుగా 50,000 ఎకరాలలో మిర్చి,వరి,జోన్న, కంది అనేక రకమైన పంటలు సాగు చేయడం జరిగినది కానీ పూత పిందె కాయ దశలో ఉన్న ఆ పంటలకు ఇప్పటికే 15 రోజుల నుంచి నీరు లేక పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయి దాదాపుగా ఆ కాలువకింద దాదాపుగా 300 కోట్ల రూపాయలు పంట నష్టపోవడము జరుగుతుందని, ఆ పంటకి నీరు వదలక పోతే ఓక్కోక రైతులు లక్షలాది నష్టపోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా హంద్రీనీవా అధికారులు తక్షణమే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## సాలార్ మూవీ లోగో టీషర్ట్స్ ఆవిష్కరణ



**తాడిపత్రి మేజర్ న్యూస్:** ప్రభాస్ నటించిన సలార్ మూవీ లోగో టీ షర్ట్స్ ను తాడిపత్రి పట్టణంలో విడు దల ఆదివారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ బాబు, 35 వార్డు కౌన్సిలర్రాఘవేంద్ర ప్రసాద్ హాజరై సాలార్ మూవీ లోగో టీషర్ట్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రఫీ, శేఖర్, ఆరు, తేజ, ఫయాజ్, బాబా, చీమల వాగుపల్లి వెంకటరమణ, సుభహాన్, శశిధర్, తదితరులు పాల్గొన్నారు.

## భూమిని లాక్కొనేందుకు ప్రయత్నిస్తున్నారు..న్యాయం చేయండి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండల పరిధిలోని కురుగుంట గ్రామ పరిధిలోని సర్వే నెం. 41-2,41-3లో ఉన్న మా భూమిని కొందరు ఎమ్మార్పీఎస్ నాయకులు లాక్కునేందుకు ప్రయత్నిస్తున్నారని, తమను బెదిరిస్తున్నారని, మా భూమిని మాకు ఇప్పించాలని బాధితులు వెంటనారాయణ, సురేష్,సుధాకర్‌లు జిల్లా ఉన్నతాధికారులను కోరారు. ఆదివారం వారు నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మా భూమిలో ఎమ్మార్పీఎస్ నాయకులు గుడిసెల వేసుకుని దౌర్జాన్యం చేస్తున్నారని, బెదిరింపులకు పాల్పడుతున్నారని, మాకు రక్షణ కల్పించాలని జిల్లా ఉన్నతాధికారులను వారు కోరారు.

## ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం

**- గుత్తి కో-ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షుడు జిలాన్**



అనంతపురం మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలో గతంలో గుత్తి కో-ఆపరేటివ్ బ్యాంక్ అందరికంటే వెనుకబడినది ఎప్పుడు మాత్రం కష్టమర్లకు ఉపయోగపడే విధంగా గుత్తి కోఆపరేటివ్ బ్యాంకు పామిడి పట్టణంలో ప్రారంభిస్తున్నామని అధ్యక్షుడు జిల్లా పాత్రికేయుల సమావేశం నిర్వహించాడు. గుత్తి కో-ఆపరేటివ్ బ్యాంక్ 1923 సంవత్సరం నుండి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ బ్యాంకులో సేవలు ఉంటాయి. గత కొద్దిరోజులు కిందటే నూరు సంవత్సరాలు పూర్తి చేసుకున్నది ప్రారంభించే సమయంలో ఈ బ్యాంకు ఎనిమిది కోట్లతో మొదలుపెట్టి 2023 కి 190 కోట్లు వ్యాపారం చేసి ప్రజలకు అందుబాటులో ఉంటుంది. అంతేగాక గుత్తి కోఆపరేటివ్ బ్యాంకులో అందరికీ ఉపయోగపడే విధంగా వాహనాలకు వ్యాపారస్తులకు చిన్నచిన్న మధ్యతరగతి , వ్యాపారాలు, చేసుకునే బట్టల వ్యాపారస్తులకు కూడా అందరికీ లోన్లు రూపంలో రుణాలు ఇస్తాం అంతేగాక పామిడి పట్టణంలో గుత్తి కోఆపరేటివ్ బ్యాంక్ ప్రారంభించాలని కొన్ని సంవత్సరాల నుండి గతంలో పనిచేసిన పాలకులు ఇప్పుడు పని చేస్తున్న సిబ్బంది ఎంతో కష్టపడి ఈ బ్రాంచ్ ప్రారంభించాం. ఎందుకంటే పామిడి పట్టణంలో ఇప్పటికే దాదాపు 30 కోట్లు రుణాలు రూపంలో ఇచ్చాము ఇంతవరకు పామిడి పట్టణంలో ఒక్క డిపాజిట్ కూడా రాలేదు ప్రతి ఒక్కరూ కష్టపడి ఇక్కడ లాకర్ సదుపాయం కూడా ఉన్నది మీ డబ్బుకు మేము గ్యారెంటీ మా బ్యాంకులో ఎంతో అభిమానంతో ప్రజలు మాకు డిపాజిట్లు చేస్తున్నారు పామిడి పట్టణ ప్రజలు కూడా ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని సిబ్బంది చైర్మన్ సీఈవో తెలియజేశారు ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్మికుల సమ్మెకు సిపిఎం మద్దతుగా కరపత్రాల విడుదల



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** సిపిఎం జిల్లా కార్యాలయంలో అంగన్వాడీ కార్మికుల సమ్మెకు మద్దత్తుగా కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వి. రాంభూపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప, ఎం. బాలరంగయ్య, వి.సావిత్రి, జిల్లా కమిటీ సభ్యులు వై.వెంకటనారాయణ, నాయకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ మాట్లాడుతూ గడచిన 2019 ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేతగా వైఎస్ జగన్మోహన్రెడ్డి అంగన్వాడీ ఉద్యోగులకు వేతనం తెలంగాణా కంటె వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తానని వాగ్దానం చేశారు. ఇప్పుడు తెలంగాణలో వర్కర్కు రూ.13,650, మినీ వర్కర్కు, హెల్పర్కు రూ.7,800 ఇస్తుండగా ఆంధ్రప్రదేశ్లో వరుసగా రూ.11,500, రూ.7,000 మాత్రమే! అంటే పొరుగు రాష్ట్రం కంటె ఇక్కడ చాలా తక్కువగా ఉంది. వేతనాలపై ప్రజలను తప్పుదారి పట్టించాలన్న దుర్బుద్ధి తోనే ప్రభుత్వం అబద్ధ ప్రచారానికి పూనుకుంటున్నదన్నారు. తెలంగాణా కన్నా వెయ్యి రూపాయలు ఎక్కువ ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు గత ప్రభుత్వం కన్నా ఎక్కువ ఇస్తున్నానని చెప్పడం మాట తప్పడమే. తెలంగాణాలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం రూ.18,000 చేస్తానని వాగ్దానం చేసిన విషయం గుర్తించుకోవాలని అన్నారు. 'మాట తప్పను... మడమ తిప్పను' అని చెప్పే ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకోవాలంటే అంగన్వాడీల వేతనాలు పెంచాలి. కాబట్టి సమ్మె డిమాండ్లలో కీలకమైన అంగన్వాడీలకు కనీస వేతనం చెల్లించాలన్నది ఎంతో న్యాయసమ్మతమైనదన్నారు. సమ్మె నూటికి నూరు శాతం జరగడంతో బెంబేలెత్తిన సర్కారు రాష్ట్రంలో అనేక చోట్ల అధికారులు, సచివాలయ ఉద్యోగులు అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి చట్ట విరుద్ధంగా స్వాధీనం చేసుకుంటున్నారు. కొంత మంది అధికార పార్టీ ఎమ్మెల్యేలు బాధ్యాతారహితంగా మాట్లాడడం అన్యాయం. ఈ సమ్మెకు పోలీసులు, సచివాలయ ఉద్యోగులు దూరంగా ఉండాలని, చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడవద్దని కోరారు.

## పని చేయని అధికారులు మా జిల్లా విడిచి వెళ్ళండి..

- వచ్చే సమావేశాలకు అధికారులు గైర్హజరు అయితే చర్యలు
- ఆర్&బి ఎస్.ఈ గైర్హజరు పై ఛైర్మెన్ ఆగ్రహం
- మహిళా సంఘాల్లో అవినీతి చేసిన సిబ్బంది పై కేసు పెడితే సరిపోదు
- ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధుల పట్ల ప్రోటోకాల్ తప్పనిసరి
- స్థాయి సంఘ సమావేశంలో జడ్పీ ఛైర్మెన్ బోయ గిరిజమ్మ



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ ఛైర్మన్ బోయగిరిజమ్మ

**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** పని చేయని అధికారులు జిల్లా విడిచే వెళ్లాలని , మీరు చేసే తప్పుల వల్ల ప్రజలు సమస్యలు ఎదుర్కోవలసి వస్తోందని ఉమ్మడి జిల్లా పరిషత్ ఛైర్మెన్ బోయ గిరిజమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు . ఆదివారం జడ్పీ సమావేశ హాలులో ఆర్థిక, ప్రణాళిక, పనులు, గ్రామీణాభివృద్ధి , విద్యాం వైద్యం సమావేశాలు జరిగాయి. అదనపు జడ్పీ సమావేశ హాలులో మహిళా శిశు సంక్షేమము , వ్యవసాయం , సాంఘిక సంక్షేమము సంవేశాలు నిర్వహించారు. ఆర్థిక, ప్రణాళిక, పనులు, గ్రామీణాభివృద్ధి , విద్యాం వైద్యంస్థాయి సంఘ సమావేశాలకు ఛైర్పర్సన్ గిరిజమ్మ, మహిళా శిశు సంక్షేమము, సాంఘిక సంక్షేమము సమావేశాలకు వైఎస్ ఛైర్మెన్ నాగరత్నమ్మ , వ్యవసాయ స్థాయీ సంఘానికి గుమ్మఘట్ట జడ్పీటీసీ సభ్యుడు మహేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పలు మండలాల సభ్యులు అనేక సమస్యలను సమావేశం దృష్టికి తెచ్చారు.

రహదారుల మరమ్మతులకు సంబంధించి కంబదూరు జడ్పీటీసీ సభ్యుడు గుజ్జల నాగరాజు మాట్లాడుతూ కంబదూరు నుంచి కళ్యాణదుర్గం వెళ్ళే రోడ్డు చాలా అధ్యాన్నంగా మారిందని, ఎన్నిసార్లు చెప్పిన అధికార్లు పెడచెవిన పెడుతున్నారని వాపోయారు. అధికారులు ఏ. సి రూము ల్లో కూర్చొని పని చేస్తే సరిపోదని గ్రామాల్లో పర్యటిస్తే రోడ్డు ఎలా ఉన్నాయో తెలుస్తుందన్నారు. అధికార్లుకు పలు సమావేశాల్లో చెప్పిన సమస్య పరిష్కారం కోసం ప్రయత్నం చేయలేదని తాము రోడ్డు ఎక్కితే పరిస్థితి వేరే ఉంటుదన్నారు . దీనిపై స్పందించిన అధికారులు బిల్లులు మంజూరు కాకపోవడంతో కాంట్రాక్టర్ మధ్యలో పనులు ఆపేశాడన్నారు. దీంతో ఛైర్మెన్ గిరిజమ్మ మాట్లాడుతూ వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. లేని పక్షంలో పనుల టెండర్ రద్దు చేయాలని జడ్పీటీసీ సభ్యుడు గుజ్జల నాగరాజు అధికారులుని కోరారు. శెట్టూరు జడ్పీటీసీ సభ్యులు మంజునాథ్ సుమారు 50 కిలో మీటర్లు రోడ్డు పక్కన ఉన్నా కంప చెట్లు తొలగించడం ఒకే రోజు లో చేసి తూ తూ మంత్రంగా చేశారన్నారు. అధికారులు చేపట్టిన పనులు సక్రమంగా చేయలేదని లేవనెత్తిన ప్రశ్నకు అధికారులు నుంచి సరైన సమాధానం రాకపోవడంతో ఛైర్మెన్ గిరిజమ్మ కలగజేసుకుని అందుకు సంబధించిన వారిపై చర్యలు చేపట్టాలని అధికారలుకు సూచించారు. గాండ్లపెంట జడ్పీటీసీ సభ్యుడు మాట్లాడుతూ కదిరి నుంచి .గాండ్లపెంట రోడ్డు చాలా గుంతలమయంగా మారిందని రోడ్డు పనులు చేపట్టాలని కోరారు. ఇందుకు ఆర్%డ%బి అధికారులు కదిరి నుంచి ఎన్. పి కుంట వరకు వారం రోజుల్లో పనులు చేపడతామని తెలిపారు . పెనుగొండ జడ్పీటీసీ సభ్యుడు గుట్టూరు నుండి మరకుంటపల్లి రోడ్డు కూడా అధ్వాన్నంగా మారిందని సత్య సాయి జిల్లా ఏర్పాటు అయినప్పటి నుండి రాకపోకలు ఆ మార్గం ద్వారా పెరిగి పోయాయన్నారు . నెల రోజుల్లో పనులు చేపడుతామని అధికారులు తెలిపారు. డ్వాక్రా మహిళ సంఘాల్లో అవినీతి చేసిన సిబ్బంది పై కేసులు సరిపోవుడ్వాక్రా మహిళ సంఘాల్లో అవినీతి చేసిన సిబ్బంది పై కేసులు సరిపోవని , కేసుతో పాటు వారు అవినీతి చేసిన సొమ్ము రికవరీ చేయాలని జడ్పీ ఛైర్మన్ గిరిజమ్మ అధికారులకు సూచించారు. బుక్కరాయ సముద్రం, చెన్నేకొత్తపల్లి, వజ్రకరూర్ ,కొత్తచెరువు తదితర మండలాల్లో జరిగిన అవినీతి చేసిన సిబ్బంది పై కేసులు పెట్టమని డి. ఆర్. డి. ఏ ప్రాజెక్టు డైరెక్టర్లు సమాధానం ఇచ్చారు . కేసుతో పాటు వారి వద్ద నుంచి సొమ్ము రికవరీ చేయాలని సూచించారు.

**ఇళ్ల నిర్మాణానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి**

ప్లాటు తీసుకున్న లబ్దిదారులు త్వరతిగతిన ఇళ్ల నిర్మాణం చేపట్టాలని అందుకు అధికారులు కృషి చేయాలని పలువురు సభ్యులు కోరారు. చాలా మంది 3 సంవత్సరాలు గడిస్తే ప్లాటు అమ్ముకోవచ్చని అందుకే ఇప్పటికి లబ్దిదారులు నిర్మాణాలు మొదలు పెట్టడం లేదని, మరికొందరు ఆర్థికంగా లేకపోవడం కూడా ఒక సమస్యగా మారిందని తెలిపారు. ఆర్థికంగా సమస్య ఉన్నా వారికి ప్రభుత్వం లోన్ సౌకర్యం కల్పించిదని అధికారులు ,ప్రజా ప్రతినిధులు ప్రజల్లోకి తెలిసే విధంగా కృషి చేయాలని ఛైర్మెన్ గిరిజమ్మ తెలిపారు .

**ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ తప్పనిసరి**

ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటించడం లేదని, అధికారులు సర్పంచ్ నుండి జడ్పీటీసీ సభ్యులకు ఎటువంటి సమాచారం ఇవ్వడంలేదని ఇలా అయితే మేమెందుకు పుట్టపర్తి జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీ నరసమ్మ నిరాశ వ్యక్తం చేశారు. అందుకు అధికారులు ఇక నుంచి అటువంటి సమస్య పునరావృతం కాదని తెలిపారు . ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ నిర్లక్ష్యం చేస్తే అధికారులకు మేమో జారీ చేయాలని ఉన్నతాధికారులకు ఛైర్మెన్ సూచించారు.

**ఆర్&బి అధికారులపై ఛైర్మన్ ఆగ్రహం**

స్థాయీ సంఘ సమావేశానికి ఆర్&బి ఎస్.ఈ ఎందుకు రాలేదని వారం రోజులు ముందుగానే సమాచారం ఇస్తే రాకపోవడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు . ఛైర్మెన్ మాట్లాడుతుంటే అధికారులు వారిలో వారు గుసాగుసలాడుతుంటే నేను ఒక వైపు మీ గురించే మాట్లాడుతుంటే మీలో మీరు మాట్లాడుకోవలంటే బయటకు వెళ్ళండి అంటూ అగ్రహంతో ఊగిపోయారు . ప్రజా ప్రతినిదులు చెప్పింది వినరు .. సమావేశాలకు హాజరు కారు. అయిన పక్క సమాచారం ఉండదు.. ఇలా పనిచేస్తే మా జిల్లా వదిలి వెళ్ళండి అంటూ హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో జడ్పీ ఉపముఖ్య కార్యనిర్వహణాధికారి లలితా బాయి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన మాజీ జిల్లా జడ్జి కిష్టప్ప



అనంతపురం వైద్యం, మేజర్ న్యూస్ : నగరంలోని రాయల్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకకు జిల్లా మాజీ జడ్జ్ కిష్టప్ప హాజరయ్యారు. తిమ్మసముద్రం గ్రామానికి చెందిన మల్లన్న కుమారుడి వివాహానికి ఆయన హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామానికి చెందిన పలువురితో ఆత్మీయంగా మాట్లాడారు.

## తిరుప్పవై పారాయణం కార్యక్రమం

నల్లచెరువు, మేజర్ న్యూస్ : నల్లచెరువు వాసవి అమ్మ వారి దేవస్థానం నందు ఆదివారం తిరుప్పవై పారాయ ణం వాసవి మహిళ మండలి వారిచే ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మానస, కుమారి, మంజుల, రాధ, సావిత్రి, విజయలక్ష్మి, శకుంతుల ప్రసన్న, మహిళలు పాల్గొని మొదటి రోజు పారా యణం చేసి లక్ష్మి, నారాయణ లకు వాసవి అమ్మవారు లకు హారతి ఇచ్చి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ ధనుర్మశా ములో ప్రతి రోజు ఉద యం 5.30 నిమిషం లకు పారాయణం ప్రారంభ మని ఆర్య వైశ్య మహిళా మండలి సభ్యులు తెలిపారు.



# సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి శత క్షీర రుద్రాభిషేకం

## – నేడు శ్రీవల్లి, దేవసేన సుబ్రహ్మణ్య స్వామి కల్యాణోత్సవం



ఉరవకొండ, మేజర్ న్యూస్: పట్టణంలోని ప్రసిద్ధ సుబ్రహ్మ ణ్యేశ్వర స్వామి ఆలయంలో షష్టి ఉత్సవాలు వేడుకగా కొనసాగుతున్నాయి. ఆలయ అధికారి అంగదాల కృష్ణయ్య ఆదేశాల మేరకు ఆలయ అర్చకులు పి.వి నాగరాజు శర్మ ఆదివారం వేకువ జామునుంచే స్వామివారికి విశేష పూజలు ఆచరించారు. సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి 108 లీటర్ల క్షీర శత రుద్రాభిషేకం వేద మంత్రోక్షరణల నడుమ కావించి, అనంతరం నవగ్రహ, పరస్పర రుద్ర స్వాహాకారము, స్వామివారికి మహా మంగళ హారతి , తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. నేడు జరగనున్న శ్రీవల్లి, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణాన్ని పురస్కరించుకొని లగ్నపత్రిక ను సాయంత్రం వేద పండితుల సమక్షంలో సంసిద్ధం చేశారు. తదనంతరం నాగమండ రాధన, కుంకుమార్చన, అష్టావధాన సేవ, మహా మంగళహారతి, భక్తులకు స్వామి వారి తీర్థప్రసాదాల వినియోగం నిర్వహించారు. అంతకుముసుపు ఉదయాన్నే అర్చకులు ఆధ్వర్యంలో సామూహిక కాలసర్ప దోష శాంతి, రాహు, కేతు, కుజ గ్రహముల దోషము కలవారికి శాంతి పూజ, కాత్యాయని ఆరాధన భక్తిశ్రద్ధలతో జరిపారు. నేడు అభిజిత్ లగ్నమునందు శ్రీవల్లి, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వారికి కల్యాణో త్సవం జరుగునని, సాయంత్రం గ్రామోత్సవం, స్వామివారికి ఉయ్యాల సేవ, శయనో త్సవం నిర్వహించనున్నట్లు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఎం. సి కరిబసప్ప, కమిటీ సభ్యులు బి. వేమన్న, జి. శంకరయ్య, కె. టి విజయలక్ష్మి, జి. కె సుబ్బలక్ష్మి భక్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వి.పి దివాకర్ శర్మ, వి.పి శివ కుమార్ శర్మ, ఉత్సవ కమిటీ ప్రతినిధులు కె. రామారావు, విశ్రాంత అధ్యాపకులు కె. కె ప్రసాద్, పెద్ద ఎత్తున భక్తజనం పాల్గొన్నారు.

# కేసుల పురోగతిపై దృష్టి సారించండి : డిఎస్పి

ఓబులదేవరచెరువు.. మేజర్ న్యూస్ :



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను ఆదివారం పుట్టపర్తి డి.ఎస్.పి వాసుదేవన్ తనిఖీ చేపట్టారు. ప్రతి ఏడాదికి ఒకసారి స్టేషన్ తనిఖీ నిర్వహ ణలో భాగంగా తనిఖీ చేపట్టడం జరిగిందని డిఎస్పి తెలిపారు. డి.ఎస్.పి మాట్లా డుతూ కేసుల పురోగ తిని పెంచి ,త్వరగా పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, పాత కేస లపై ఆరా తీశారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ నందు గల అన్ని రికార్డును సిబ్బంది పనితీరును పరిశీలిం చారు. రాబోవు సార్వ త్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిం చడానికి సిబ్బందితో కలిసి తగిన చూసిన సలహాలు ఇచ్చారు. చాలాకాలంగా పెండింగ్ లో ఉన్న కేసులకు సంబంధించి, చర్చించి త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చూడాల న్నారు. అనంతరం సిబ్బందితో మండలం లో శాంతిభద్రతల విషయంలో తీసుకో వలసిన జాగ్రత్తలపై, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐ రాజేంద్రనాథ్ యాదవ్, ఎస్సై మల్లికార్జున రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# బాబు షూరిటీ.. రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ..

మడకశిర మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రజలకు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ ఖచ్చితంగా ఇస్తుందని తెలుగు తమ్ముళ్ళు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని 16 ,17 వ నాగన్నకుంట, సి.సి బండ ల వార్డులలో బాబు షూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు భక్తర్, పట్టణ అధ్యక్షుడు మనోహర్ , డాక్టర్ సెల్ తాలుకా అధ్యక్షుడు డాక్టర్ కృష్ణమూర్తి ,లు మాట్లాడుతూ గడచిన నాలుగున్నరేళ్ల కాలంలో వైకాపా ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు ఏమీ విమర్శలు గుప్పించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో మాజీ ఎమ్మెల్సీ , నియోజక వర్గ సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో దాదాపు 60 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిది తెచ్చి నిరుపేద భాదిత రోగులను ఆదుకున్న ఘనత తెలుగుదేశం పార్టీకి దక్కిందన్నారు . జగనన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమంద్వారాఎంతమంది ప్రజలు అనారోగ్యం నుంచి ఆరోగ్యవంతులుగా మారారో నియోజక వర్గంలో పర్యటిస్తుంటే తేటతెల్లం అవుతుందన్నారు. ఇటువంటి నియంతృత్వ పాలన గతంలో ఎన్నడూ చూడలేదని మండిపడ్డారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలలో వైకాపా ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపెందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తంచేశారు . ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయుడు , కార్యదర్శి పుల్లయ్య చౌదరి , టిడిపి నాయకులు మల్లికార్జున ,బూత్ కన్వీనర్ లు శివ , వైజాక్ రమేష్ ,ఐ టిడిపి, శంకర్, కార్యదర్ములు సంతోష్ , మంజు , శ్రీకాంత్ , తనోజ్ , 'మురళీ, బాబు, రవి. రాజు, పాల్గొన్నారు.



# నేటి నుంచి జాతీయ వినియోగదారుల హక్కుల వారోత్సవాలు

## – క్యాప్కో ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆదేశాలు మేరకు ఈ నెల 18 నుంచి 24 వరకు రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ వినియోగ దారుల వారోత్సవ వేడుకలు జరగనున్నాయని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్ తెలిపారు. ఆది వారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జాతీయ వినియోగదారుల దినోత్సవం ఈనెల 24 ను పురస్కరించుకుని ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వారం రోజులు వివిధ స్థాయిల్లో వినియోగ దారుల హక్కులు, రక్షణ, బాధ్యతలపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వ కళాశాలలు, హైస్కూళ్లు, వినియోగ దారుల సంఘాలు, కన్స్యూమర్ క్లబ్‌లు కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 'ఈ కామర్స్, డిజిటల్ వర్తకం శకంలో వినియోగదారు రక్షణ' అంశంపై ప్రభుత్వ కళాశాలలు, హైస్కూళ్లలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో వ్యాసరచన, డిబేట్ పోటీలు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో రాష్ట్రంలోని 26 జిల్లాల్లో జరగను న్నాయి. జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించిన విజేత రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారు. రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిన విద్యార్థులకు వసతి, ప్రయాణ సౌకర్యాలను ప్రభు త్వం కల్పిస్తుందన్నారు. అదే విధంగా 'వినియోగదారుల హక్కుల రక్షణ,



అవగాహన' అంశంపై కన్స్యూమర్ క్లబ్‌లు ఏర్పా టైన హైస్కూళ్లలో డివిజన్, జిల్లా స్థాయిల్లో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగులో క్విజ్ పోటీలు కూడా జరగనున్నాయన్నారు. ఈ పోటీల్లో ఒక గ్రూపు నకు ఇద్దరు విద్యార్థులు మాత్రమే ఉండాలి. హైస్కూళ్లలో 19 లేదా 20 తేదీల్లో వినియోగ దారుల హక్కులు, బాధ్యతలు, రక్షణ కోసం కన్స్యూమర్ క్లబ్‌ల సహకారంతో విద్యార్థులు ప్రమాణం చేయాల న్నారు. విద్యా సంస్థల్లో వినియోగదారుల హక్కుల రక్షణ, బాధ్యతలుపై ఫోటోల ప్రదర్శన, ర్యాలీలు జరగనున్నాయని, జాతీయ వినియోగ దారుల దినోత్సవం ముగింపు సందర్భంగా 24న వినియోగదారుల వ్యవహారాలకు సంబంధించిన అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, వినియోగదారుల సంఘాల భాగస్వామ్యంతో వస్తువులు కొనుగోలుకు ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, హాల్‌మార్క్ బంగారు ఆభరణాల స్వచ్ఛత, తూనికల్లో తేడాలు, కొలతల్లో మోసాలు, ఆన్‌లైన్ కన్స్యూమ ర్స్, వినియోగదారుల రక్షణ చట్టం లక్ష్యాలు, ప్రయోజనాలు తదితర అంశాలపై జిల్లా స్థాయి అవగాహన సదస్సు జరగనుందని ,ఔత్సాహకులు పూర్తి వివరాలకు జిల్లా స్థాయిలో పౌరసరఫరాలు, విద్యా శాఖ అధికారులను సంప్రదించాలని ఆయన తెలియజేశారు.

# ధర్మవరం టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి కంపు.!

**మొదటి పేజీ తరువాయి**

మున్సిపాలిటీలోని లబ్ధిదారులవంతయింది. ఇంత జరుగుతున్న ఉన్నతాధికారి గానీ పాలకపక్షం గాని ప్రశ్నించే నాధుడే కరువవడం ధర్మవరం మున్సిపాలిటీ చేసుకున్న శాపంగా పలువురు ఆక్రోసిస్తున్నారు.

### వసూళ్ల పర్వం ఇలా సాగుతోంది....

ధర్మవరం మున్సిపాలిటీ లోని టౌన్ ప్లానింగ్ సెక్షన్లో అవినీతి తారాస్థాయికి చేరిందన్న ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఒకవైపు డిపిఓ సాయిప్రసాద్ సమర్పించుకొని ఇంకోవైపు కృష్ణ కృష్ణ అంటూ తలుచుకో వందే అక్కడ ఒక్క అనుమతి అయినా ఇంటి నిర్మాణానికి లభించని పరిస్థితి అక్కడ ఏర్పడుతోంది. వీరి ఆగడాలకు సర్వేయర్లు కూడా వారి అవినీతిలో తాము సైతం అంటూ కొందరు భాగస్వాములు కావడంతో ఆ కార్యాలయమే అవినీతిలో నిత్యం బుసలు కొడుతోంది. అక్కడ టిపిఓ సాయి ప్రసాద్ మాటలు విని అనుమతులు లేకుండారూ. 1.20 లక్షలు సమర్పించుకొని నిర్మాణాలు చేపట్టాడు. నిర్మాణం పూర్తయిన తర్వాత అనుమతులు తీసుకోవాల్సిందేనని డిమాండ్ చేయడంతో ఖంగు తినే పరిస్థితి ఏర్పడింది. అక్రమంగా చెల్లించిన డబ్బుతోనే అనుమతులు కూడా వచ్చే పరిస్థితి ఉండగా ఆ అధికారి మాటలు విని పూర్తిగా అన్యాయాన్ని గురయ్యే పరిస్థితి ఆ చేనేత వర్గానికి చెందిన ఇంటి యజమానికి ఏర్పడింది. దీంతో ఒకటిన్నర లక్షల రూపాయలు మళ్లీ చెల్లించుకుని అనుమతులు తీసుకోవాల్సిన పరిస్థితి ఆయన అక్కడ ఏర్పడింది. కూరగాయల మార్కెట్ సమీపంలో ఓ వ్యక్తి లో నిర్మాణాలు సాగిస్తున్నాడు. మున్సిపాలిటీ నిబంధన ప్రకారం అనుమతి అవసరం ఉండదు. అయినను ఆ ఇంటి యజమానిని బెదిరించి జులై నెలలో డైరెక్ట్ గా ఫోన్ పే ద్వారా రూ.20000 తమ ఖాతాలోకి వేయించుకున్నట్లు విమర్శలు ఉన్నాయి. తారకరామాపు రంలో హై టెన్షన్ వైరు ఉంది. ఆ వైర్ కింద గృహాలు నిర్మించడానికి అనుమతిలివ్వడానికి వీలుండదు. అయినప్పటికీ మామూళ్ల కు కక్కుర్తి పడి అనుమతులు ఇవ్వడంతో యదెక్షగా ఇంటి నిర్మాణాలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో జరగరానిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరుగుదొడ్ల నిర్మాణ విషయంలో కూడా భారీ ఎత్తున అవినీతి ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి నిర్మాణానికి రూ.5 వేల నుంచి రూ.20000 వరకు ముక్కు పిండి వసూలు జేబులు నింపుకోవడం ద్వారా మున్సిపాలిటీ ఆదాయానికి మాత్రం భారీగా గండి కొడుతున్నారని ఆరోపణలు లేకపోలేదు. ఒక్కో ఇంటి నిర్మాణ అనుమతికి రూ.25 వేల నుంచి రూ.లక్ష వరకు డిమాండ్ చేస్తూ ఉండడంతో నిత్యం అవినీతి ఊబిలో దొర్లుతున్నారన్న ఆరోపణలు సర్వత్ర వ్యక్తమవుతున్నాయి.

### నెలవారి అక్రమార్జన 50 లక్షలు పై మాటే....

ప్రతి పనికి ఓ రేటు పెట్టి వసూలు చేస్తుండడంతో ఆ సెక్షన్ లో అవినీతి మాయాజాలం రూ. 50 లక్షల పై మాటేనన్న ఆరోపణలు ఆ కార్యాలయం నుంచే వ్యక్తమవుతున్నాయి. ఎవరైనా ఇంటి నిర్మాణానికైనా, మరుగుదొడ్ల నిర్మాణానికి అయినా ఇతరత్రా దేనికైనా అనుమతుల కోసం ఆ కార్యాలయానికి వెళితే ఆ లబ్ధిదారులు వారి పాలిట కల్పతరువుగా మారుతున్నాడు. ఏమైనా




సరే ఆ వ్యక్తిని తనే డీల్ చేసి అందులో కొంత నొక్కేసి జేబులు నిప్పుకోవాలన్న ఆశ నిత్యం ఆ కార్యాలయంలోని అధికారులు సిబ్బందిలో సైతం నెలకొందంటే అక్కడ అవినీతి ఏ స్థాయిలో పేరుకు పోతుందో చెప్పకనే తెలుస్తోంది.

### లైసెన్స్ సర్వేయర్లది కీలక పాత్ర.....

ఇక్కడ అధికారులకు కొందరు లైసెన్స్ సర్వేయర్లు కూడా వంత పాడుతూ వారు అవినీతిలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు విశ్వసినీయ సమాచారం. ఇంటి నిర్మాణం చేపట్టేవారు స్కెచ్ కోసం మొదట సంప్రదించేది లైసెన్స్ సర్వేయర్లనే. స్కెచ్ గీసిన అనంతరం టౌన్ ప్లానింగ్ నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. వాటి గురిం చి తెలియని అమాయకులు వారి ద్వారా అనుమతులు తీసుకోవాలని భావించడమే ఆ యజమానులు చేసే మొదటి తప్పు. వాటి ఆసరాగా తీసుకున్న కొందరు లైసెన్స్ సర్వేయర్లు తాము అనుమతులు వచ్చేలా కృషి చేస్తామని అందుకు మాకు కాకపోయినా అధికారులకు ఇచ్చుకోవాల్సి ఉంటుందని చెప్పడం వారి మాటలకు తలొగ్గే పరిస్థితి ఏర్పడింది. చివరికి ఆ అధికారికి ఇవ్వాల్సిన మొత్తం కంటే అధికంగా వసూలు చేసి అందులో అధికారి వాటా చెల్లించి మిగిలిన మొత్తాన్ని తమ జేబులు వేసుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్న పాలకవర్గం సైతం కిమ్మనని పరిస్థితి అక్కడ ఏర్పడుతోంది. మమ్ములనే మొహమాటం లేకుండా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని తాము ఎవరికి చెప్పుకోవాలంటూ పలువురు కౌన్సిలర్లు సైతం ఆవేదన వ్యక్తం చేయడం ఇక్కడ విశేషం.



# ఎమ్మెల్యేగానే మీ గ్రామంలో అడుగుపెడతా..

**-పరిటాల శ్రీరామ్**

**-జలాలపురం గ్రామంలో సమస్యలు పరిష్కరిస్తా**

**-వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు.. ఆహ్వానించిన శ్రీరామ్**



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** ఇప్పుడు మీ గ్రామంలోకి వచ్చి సమస్యలు తెలుసుకున్నా.. నాలుగు నెల తర్వాత ఎమ్మెల్యేగానే మీ గ్రామంలో అడుగుపెట్టి సమస్యలు పరిష్కరిస్తానని ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. బత్తలపల్లి మండలం గరిశనపల్లి పంచాయతీలోని జలాలపురం గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు టీడీపీలోకి చేరారు. గ్రామానికి చెందిన పోతలయ్య, శివయ్య, రామక్రిష్ణ, తిరుపాలు, మల్లికార్జున, రామన్న ఇతర ముఖ్య నాయకులు, వారి కుటుంబసభ్యులు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. శ్రీరామ్ వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ విధానాలు, ఆ పార్టీ నాయకుల తీరుతో విసిగిపోయి తాము టీడీపీలోకి చేరినట్టు నాయకులు తెలిపారు. టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గంలో టీడీపీ గెలుపు ఎప్పుడో డిసైడ్ అయిందన్నారు. అందుకే వైసీపీ నాయకులంతా టీడీపీలోకి వస్తున్నారన్నారు. కొత్తగా వచ్చిన నాయకులతో కలసి ఇప్పుడున్న వారు సమిష్టిగా పని చేయాలని సూచించారు. అనంతరం శ్రీరామ్ దృష్టికి గ్రామంలో నెలకొన్న సమస్యల్ని తీసుకొచ్చారు. వాటిన్నింటినీ నోట్ చేసుకున్న శ్రీరామ్ మళ్లీ ఎమ్మెల్యేగానే మీ గ్రామంలోకి వస్తానని.. అప్పుడు మీ సమస్యల్ని పరిష్కరిస్తానని చెప్పడంతో నాయకుల్లో ఆనందం వ్యక్తమైంది. చంద్రబాబు అరెస్ట్ తర్వాత టీడీపీ బలహీనంగా మారుతుందని వైసీపీ నాయకులు భావించారని.. కానీ రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తారని ఊహించలేదన్నారు. గత కొన్ని రోజులుగా అంగన్వాడీ కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లపై ఆందోళనలు చేస్తుంటే.. ప్రభుత్వం వారితో చర్చించి పరిష్కరించకుండా ప్రత్యామ్నాయంగా మరొకరితో సెంటర్లు నడిపే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం ఎంత నిరంకుశంగా ఉందో ఈ ఒక్క ఉదాహరణ చాలన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డి గుడ్ మార్నింగ్ కార్యక్రమం చేస్తుంటే.. ప్రజలు నాలుగు నెలల ముందే గుడ్ బై చెబుతున్నారని శ్రీరామ్ కామెంట్ చేశారు. నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షుడు చల్ల శ్రీనివాస్, శాలివాహన సంఘం నాయకులు మదనపు పోతలయ్య, ఘర్షణ పల్లి రవి, తరిగోవుల చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోనుగుంట్ల విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** ధర్మవరం మాజీ ఎమ్మెల్యే తనయుడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయిన గోనుగుంట్ల విజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఆదివారం బత్తలపల్లిలో వైభవంగా నిర్వహించారు. తెలుగు యువత బత్తలపల్లి మండల నాయకులు తాళ్లూరి సతీష్ నాయుడు, తరిగోవుల చౌదరి ఆధ్వర్యంలో తెదేపా కార్యాలయం నందు కేక్ కట్ చేసి అనంతరం బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రి నందు రోగులకు బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు. కొంతమంది ఆర్ డి టి లో ఉన్న రక్త నిధి లో రక్తదానం చేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షుడు చల్లా శ్రీనివాస్, సంఘాల సూరి, గోనుగుంట్ల కిరణ్, జాంపుల భాస్కర్, అప్ప స్వామి తదితరులు పాల్గొన్నారు.

**పరిటాలశ్రీరామ్**

## పాదయాత్రను విజయవంతం చేద్దాం

**-ధర్మవరం నియోజకవర్గంలో ఎగిరేది తెదేపా జెండానే**

**-సమావేశంలో కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన తెదేపా నాయకులు**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలో గల 40 వార్డులలో తెదేపా నియోజకవర్గ అభ్యర్థి పరిటాలశ్రీరామ్ చేపట్టబోయే పాదయాత్రను కనివిని ఎరుగని రీతిలో విజయవంతం చేద్దామని ధర్మవరం తెదేపా నాయకులు పిలుపునిచ్చారు.ధర్మవరం నియోజకవర్గ తెదేపా అభ్యర్థి పరిటాల శ్రీరామ్ సూచన మేరకు ధర్మవరం పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా పట్టణ విస్తృతస్థాయి సమావేశం ఆదివారం జరిగింది.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ పరిటాల శ్రీరామ్ చేపట్టబోయే పాదయాత్రతో పట్టణంలో గల 40 వార్డులలో సమస్యలన్నీ గుర్తించి వైసిపి కళ్ళు తెలిపిద్దామని,ఈ సందర్భంగా తెదేపా నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు అదేవిధంగా పరిటాల శ్రీరామ్ పాదయాత్ర ద్వారా ప్రతి వార్డులో గల సమస్యలన్నింటిని ఖచ్చితంగాగుర్తించాలని వాటిని ఆఖరి రోజు భారీ స్థాయిలో ఒకచోట సభ ఏర్పాటు చేసి ధర్మవరం పట్టణంలో ఉన్న సమస్యలన్నింటినీ పట్టణ ప్రజల ముందు ఉంచి ప్రజలకు తెలియజేద్దామని తెదేపా నాయకులు అన్నారు. ధర్మవరం నియోజకవర్గం లో ఎగిరేది తెదేపా జెండానే అని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ధర్మవరం పట్టణంలో గల సమస్యలన్నింటిని సత్వరమే పరిష్కరించుకునే విధంగా పక్కా ప్రణాళిక రూపొందించుకుందామని పార్టీ కార్యకర్తలకు తెలియజేశారు.కావున పాదయాత్ర భారీ స్థాయిలో కనీవిని ఎరుగని రీతిలో ఉండే విధంగా పక్కా ప్రణాళికతో రూట్ మ్యాప్ తయారు చేసుకుందామని,తెదేపా నాయకులు పార్టీ కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కమతం కాటమయ్య, ఫణి కుమార్, పరిచే సుధాకర్, భీమనేని ప్రసాద్ నాయుడు, నాగూర్ హుస్సేన్, కత్తుల బాబ్జి, బొట్టు కృష్ణ, రాంపురం సీనా, రాళ్లపల్లి షరీఫ్, బిబి, కత్తుల సునీత, తదితరులు పాల్గొన్నారు.

## మహాసభలో చేనేత సత్తా చాటుదాం..

**-జాతీయ చేనేత అధ్యక్షులు బండారు ఆనంద్ ప్రసాద్**



**ధర్మవరం టౌన్ న్యూస్:** జనవరి 29న ధర్మవరంలో నిర్వహించబోయే చేనేత మహాసభలో మా చేనేత సత్తాను చాటుతామని, ఇన్ని సంవత్సరాలుగా ప్రభుత్వాలు మారిన మా చేనేత ఐక్య కుల సంఘాలకు ఎటువంటి ప్రాధాన్యత గుర్తింపు ఇవ్వలేదని జాతీయ చేనేత అధ్యక్షుడు బండారు ఆనంద్ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ప్రణవ్ ఫంక్షన్ హాల్లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర చేనేత అధ్యక్షులు శివరాం ప్రసాద్, రాష్ట్ర చేనేత ఉపాధ్యక్షులు పిల్లల మర్రి నాగేశ్వరరావు, రాష్ట్ర చేనేత ఉపాధ్యక్షులు కందికుంట వెంకటప్రసాద్- ఎక్స్ ఎమ్మెల్యే, రాష్ట్ర చేనేత ప్రముఖులు, జిల్లా, స్థానిక వ్యాపారస్తుల ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నేడు చేనేత పరిశ్రమను వివిధ ప్రభుత్వాలు మరిచిపోయి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, ధర్మవరం పట్టు వ్యాపారస్తులపై దాడులు చేయుట హేయమైన చర్యాని, భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా రాష్ట్రవ్యాప్తంగా అసోసియేషన్ను ఏర్పాటు చేయడం జరిగిందని, చేనేత పరిశ్రమ ఉనికిని కాపాడుకుంటూ భవిష్యత్తు ప్రణాళికలను రూపొందిస్తామని తెలిపారు. చేనేత కుల సంఘాలను ఐక్యం చేయడానికి మహాసభను నిర్వహిస్తున్నామని, ప్రతి సమస్యకు పరిష్కారం చూపే దిశగా ఐక్యంగా పోరాడుతామని తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో చర్చ గోష్టి కార్యక్రమంలో అనేక విషయాలను మాట్లాడడం జరిగిందని తెలిపారు. ఏ పార్టీ అయితే మా చేనేత పరిశ్రమను గుర్తిస్తుందో ఆ పార్టీకే మా మద్దతు ఉంటుందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా మా సేవలను కొనసాగిస్తామని తెలిపారు. మా చేనేత బలాన్ని రాష్ట్రీయ, జాతీయ స్థాయిలలో నిరూపించుకునేలా పలు ప్రణాళికలు కూడా రూపొందించడం జరిగిందని తెలిపారు. ఐక్యమత్యంతో చేనేత పరిశ్రమను కాపాడుకుంటామని, అవసరమైతే దశలవారీగా పోరాటాలు సలుపుతామని వారు తెలిపారు. అహర్నిశలు చేనేత పరిశ్రమను పరిరక్షించేందుకై రాష్ట్ర దేశవ్యాప్తంగా పలు నిర్ణయాలు తీసుకొని వ్యవసాయం తర్వాత రెండవ దశలో ఉన్న చేనేత ఉనికిని తప్పక కాపాడుతామని తెలిపారు. చేనేత చేనేత పరిశ్రమల పైన, చేనేతను నమ్ముకున్న వారిపైన దాడులు చేస్తే సహించేది లేదని చట్టపరంగా తాము రాష్ట్రవ్యాప్తంగా ఎదుర్కొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ చేనేత అధ్యక్షురాలు జయశ్రీ, స్థానిక పట్టు చీరల వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు గిర్రాజు రవి, గౌరవ అధ్యక్షులు వెంకటరమణ,బోనాల మారుతి ప్రసాద్,దాసరి లక్ష్మీనారాయణ, నాయకులు నాగరాజు గడ్డం శ్రీనివాసులు, బండారు ఆదినారాయణ, పళ్లెం వేణుగోపాల్, చంద్రమౌళి , గిర్రాజ్ నగేష్, చింతా శ్రీనివాసులు, చింత నాగరాజు, గడ్డం పార్థసారథి, పరిసే సుధాకర్, డాక్టర్ నరసింహులు, రాయలసీమ జిల్లాల నుంచి కిరణ్ కుమార్ వివిధ ప్రాంతాల నుంచి వందల సంఖ్యలో చేనేత కుల బాంధవులు, శేషయ్య, రాముడు, ఏవి రమణ, తదితరులు పాల్గొన్నారు.

# అంతా మా ఇష్టం..

**-అధికారులు లేకుండానే భూ పంపిణీ**

**-కోటీశ్వరులు భూములున్నోళ్లకే మళ్లీ పట్టాలు**

**-అందులోనూ పట్టాలన్నీ అధికార పార్టీ సామాజిక వర్గానికే**

**-బిసి ఎస్సి మైనార్టీలకు మొండి చేయి**

**ధర్మవరం మేజర్ న్యూస్.** అధికార పార్టీ నా మజాకా... అంతా తామనుకున్నట్లే చేసేసుకుని అనర్హులైన తమ అస్మదీయులకే పథకాలు అందిస్తూ అంతా మా ప్రభుత్వం మా ఇష్టం అన్న రీతిలో వివరిస్తున్నారు అధికార పార్టీ నేతలు. ఇష్టారాజ్యంగా భూ పంపిణీ జరుగుతుండడంతో ఎక్కడ భవిష్యత్తులో తమకు ఇక్కట్లు స్థాయి అన్న భయంతో అధికారులు ముఖం చాటేస్తున్న.... మీరు కూడా అవసరం లేదంటూ ఏకంగా అధికారుల స్థానంలో ప్రజా ప్రతినిధి అన్నితానై భూ పట్టాలు పంపిణీ చేయడం అందుకు ఓ వి ఆర్ ఓ ప్రత్యక్ష సాక్షిగా ఉండడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేయక తప్పడం లేదు. ఈ పరిస్థితి ధర్మారం మండలం రేగటిపల్లి సొసైటీ భూముల పంపిణీ లో చోటు చేసుకుంటోంది. దాదాపు 300 ఎకరాలు సొసైటీ భూములు పంపిణీకి సిద్ధం చేయగా అందులో ఒకరిద్దరు తప్ప అందరూ అధికార పార్టీకి చెందిన ఆ సామాజిక వర్గీలే పట్టాలందుకోవడం విశేషం.

### వీఆర్వో సాక్షిగా అధికారులు లేకుండనే భూ పంపిణీ..

ప్రభుత్వ తరపున చేపట్టే ఏ కార్యక్రమానికైనా సంబంధిత అధికారులు కచ్చితంగా ఉండాల్సి ఉంటుంది. రేగటిపల్లి సొసైటీ భూముల పంపిణీలో మాత్రం ముఖ్య ప్రజా ప్రతినిధి ఇంటి వద్ద పంపిణీ చేయడం అందులో



అధికారులు లేకపోవడం పలువురిని దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. అధికారుల స్థానంలో ప్రజాప్రతినిధులే ఉండడం చూస్తుంటే ఇది ప్రజాస్వామ్య దేశమేనా అన్న సందేహం కూడా కలుగకు మానదు. రేగాటి పల్లి సొసైటీ భూములకు సంబంధించి సర్వేనెంబర్ 397-3, 468, 445, 446-2, 465-3, 474 తదితర సర్వే నెంబర్లలో దాదాపు 300 ఎకరాలు భూములు ఉన్నాయి. భూ పంపిణీలో భాగంగా అదే గ్రామానికి చెందిన పలువురికి పట్టాలు పంపిణీ చేశారు. ఇందులో ఇప్పటికే భారీ ఎత్తున భూములు ఉండగా, కోటీశ్వరులు కూడా పట్టాలనుకోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. వీరంతా అధికార పార్టీ చెందిన ఆ సామాజిక వర్గానికే అందజేయడం మిగిలిన వారిలో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గురువారం 43 మందికి భూపట్టాలు పంపిణీ చేయగా ఇందులో ఇరువురు మినహా మిగిలిన వారంతా ఒకే సామాజిక వర్గం వారే పట్టాలు అందుకున్నారు. అగ్రవర్ణాలే ఓట్లు వేశారా మేము వేయలేదు అంటూ ఎస్సీ బీసీ మైనార్టీల సైతం లో లోపల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధి బంధు వర్గానికి పెద్ద పీటవేశారన్న విమర్శలు గ్రామస్తుల ద్వారా వ్యక్తమవుతున్నాయి. ఈ పంపిణీ కార్యక్రమానికి తాసిల్దారు కానీ ఆర్డీవో కానీ హాజరు కావాల్సి ఉంటుంది వారెవరు లేకుండానే భూ పంపిణీ చేయడం తో ఇది ప్రజాస్వామ్యం నా అన్న అనుమానాలు పలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామంలో ఉన్న అసలైన అర్హులకు పంపిణీ చేయాలని పలువురు కోరుతున్నారు.

# అశ్వవాహనంపై మణికంఠస్వామి ఊరేగింపు



ఓబుళదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్త పల్లి బంగారు బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి నవరాత్రి ఉత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రెండో రోజు ప్రత్యేకంగా అలంక రించిన అశ్వ వాహనంపై శ్రీమణికంఠ స్వామిని ఓడిచె రువు, వడ్డివారిపల్లి, ఎం.కొత్త పల్లి తదితర గ్రామ పురవీధుల్లో భక్తుల దర్శనర్థం ఊరేంగింపు నిర్వహించినట్లు ఆలయ నిర్మాణ సంక ల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయు డు తెలిపారు. వంద లాది అయ్యప్ప స్వామి భక్తులకు బాబా సాహెబ్ పల్లికి చెందిన పాండు తీర్థప్రసాదాలు అందిం చగా, అయ్యప్ప భక్తులకు గాజుకుం టపల్లికి చెందిన సుధా కర్ రెడ్డి రాత్రి పూట అల్పాహారం బిక్ష ఏర్పాటు చేసినట్లు అయన తెలిపారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తుల పాల్గొన్నారు.

# పత్ర కులస్తుల ఆత్మీయ సమావేశం



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణం లోని గీతా మందిరంలో ఆది వారం వారం పత్ర కుల సంక్షే మ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీ య సమ్మేళనం నిర్వహిం చా రు. ఈ కార్య క్రమంలో పత్ర కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు. శ్రీ సత్య సాయి జిల్లా పత్రకుల సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది.అధ్యక్షులుగా గుట్టకిం దపల్లి రామాంజనేయులు, ప్రధాన కార్య దర్శిగా గంగులప్ప, ఉపాధ్యక్షులుగా జోగన్నపేట చలపతి, నల్లచెరువు గోవిందు, నారాయణ స్వామి, దోర్నాల చిన్నోడు సంయుక్త కార్యదర్శు లుగా ఎస్వి చలపతి, హరి, టి రాజును ఎన్నుకోవడం జరిగిం ది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజశే ఖర్, పోతినేని రెడ్డప్ప, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు అంజినప్ప, మాజీ సర్పంచ్ బూరవ పల్లి ఆంజనేయులు, తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భం గా నూతనం గా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు మాట్లాడు తూ వెనుకబడిన వర్గానికి చెందిన పత్రకు లానికి ప్రభుత్వం నుండి తమకు రావల సిన హక్కుల కోసం పోరాటం చేసి ఒత్తిడి తెచ్చి సాధించుకుం టామని తెలిపారు.

# అంగన్వాడీల నిరసన..

**అమడగూరు, మేజర్ న్యూస్ :**



అంగన్వాడి కార్యకర్తల సమస్యల పై గత కొన్ని రోజులుగా ప్రభుత్వం పై వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినా ప్రభుత్వం మాత్రం మొండి వైఖరి అవలం బిస్తుండడంతో అంగ న్వాడీలు నిరవధిక సమ్మెకు పిలుపు నిచ్చారు. అందులో భాగం గా మండల కేంద్రంలో అంగన్వాడి కార్యకర్తలు ఆదివారం విన్నుతా రీతిలో నిరస న తెలిపారు. తొలిత అంగన్వాడి కార్యక ర్తలు ప్లకార్డు చేతబట్టి పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ ప్రాంతంలో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా అంగన్వాడి కార్యకర్తలు మాట్లా డుతూ ప్రభుత్వం మా న్యాయమైన సమ స్యలు పరిష్కరిం చడంలో మొండి వైఖరి అవలంబిస్తుందని వారు విమర్శించారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో తెలంగాణ కంటే 1000 రూపా యలు అదనం గా వేతనాలు అందిస్తా రని ఆరోజు మాటి చ్చారని. అయితే ముఖ్య మంత్రి జగన్మో హన్ రెడ్డి చెప్పిన హామీ మేరకు ఇవ్వాల ని, నేడు ముఖ్యమంత్రి మాత్రం నోరు మెదక పోవడం ఎంతో బాధాకరమన్నారు. అలాగే అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర డిమాండ్లు నెరవేర్చి వరకు అందోళన కార్యక్రమాలు కొనసాగుతాయని వారు ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి కార్యకర్త లు, ఆయాలు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట

తనకల్లు ,మేజర్ న్యూస్ : మండలం లోని ఈతోడు గ్రామంలో పురాతనంగా వెలిసి ఉన్న శ్రీ అభయాం జనేయ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట, నవగ్రహ పూజా, మహా కుంభా భిషేకానికి , హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కదిరి మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా హాజరై పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంత రం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనం తరం గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాం ద్ భాషాను దుశ్శా లువలు, పూలమా లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు అబ్దు ల్ కలాం, ప్రకాష్, తనకల్లు మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ కుమారస్వామి రెడ్డి, సుంకర గంగాధర , శ్రీకాంత్ నాయుడు, హరినాథ్ ,జనార్ధన్ మాధవరెడ్డి, బాలకృష్ణ, కదిరి మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.



# దోపిడీ పాలనకు చరమగీతం పాడుదాం



పుట్టపర్తి మేజర్ న్యూస్: రానున్న ఎన్నికలలో ఎస్సీ ఎస్టీ బీసీలతో పాటు అన్ని కులాలు ఏకమై దోపిడీ పాలనకు చరమగీతం పాడదామని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం పుట్టపర్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బీసీల భరోసా కార్యక్రమంలో భాగంగా రజకులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రజక సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ గుర్రపు శాల రామకృష్ణ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఎంతో కీలక మైనవని, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలన్నారు. తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కష్టపడాలన్నారు. రజకులకు రాజకీయ భవిష్యత్తు కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని, వచ్చే ఎన్నికలలో అధికారంలోకి వచ్చిన వెంటనే రజకులకు ప్రత్యేక చట్టం తీసుకువచ్చి వారిని అన్ని విధాల ఆదుకుంటామని, రజకుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో రజకులకు దోబీ ఘాట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుత వైకాపా ప్రభుత్వం రజకవర్గాలను అణచివేసిందన్నారు. అనంతరం రజక సాధిక కన్వీనర్ కుర్రభిశాల రామకృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రజకులకు ప్రత్యేకమైన స్థానం కల్పించిందని, వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడానికి రజక సంఘం నేతలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ రామచంద్ర, తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్, సత్య సాయి జిల్లా రజక కన్వీనర్ మాల్యవంతం నారాయణస్వామి, రజక సంఘం కార్యదర్శి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి పథకం, వ్యవసాయ బోర్ల కేబుళ్ళు చోరీ



**మడకశిర మేజర్ న్యూస్ :** ప్రజల దాహార్తి తీరుస్తున్న తాగునీటి పథకం బోరుబావితో పాటు సాగు నిమిత్తం అన్నదాతలు వేసుకున్న బోర్లకు సంబంధించి కేబుల్ చోరీతో కృత్రిమ నీటి ఎద్దడి ఏర్పడింది .వివరాలకు వెళితే మండల పరిధిలోని కదిరేపల్లి గ్రామంలో ప్రధాన రోడ్డు పక్కనే ఉంటున్న తాగునీటి పథకం సంబంధించిన బోరు బావి అమర్చిన కేబుల్ వైర్లు శనివారం రాత్రి గుర్తుతెలియని దొంగలు దోచుకెళ్లారు .అదేవిధంగా ఇదే పంచాయతీ పరిధిలోని గుర్రపు కొండ గ్రామంలో పొలాల్లో రామచంద్రప్ప, రమేష్ , రంగ ధామప్ప, తిమ్మరాజు, శ్రీరామప్ప , తరతర రైతులకు చెందిన వ్యవసాయ బోరు బావులకు అమర్చుకున్న కేబుళ్ళను చోరులు దోచుకు వెళ్ళారు. దీంతో ఈ రెండు గ్రామంలో కృత్రిమ నీటి కొరతతో అటు రైతులు , గ్రామీణ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు . తాగునీటి ఎద్దడిని గుర్తించిన స్థానిక సర్పంచి నరసే గౌడ్ యుద్ధ ప్రాతిపదికన చోరీకి గురికా బడ్డ వాటి స్కీమ్కు కొత్త కేబుల్ ను అమర్చి ప్రజల దాహార్తి తీర్చారు. వాటర్ స్కిన్కు సంబంధించి కేబుల్ చోరికి గురైన విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకు వెళ్ళి పోలీస్ స్టేషన్ లో సోమవారం పిర్యాదు చేస్తానని సర్పంచి నరసేగౌడ్ తెలిపారు.

# రాజకీయంగా ఎదగాలంటే బీసీల ఐక్యత ముఖ్యం



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : బీసీలు రాజకీయంగా ఎదగాలంటే అందరూ ఐక్యత కావాల్సిన సమయం ఏర్పడిందని బీసీ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక శిల్పారామంలో అఖిలపక్ష బీసీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల ఎంపికైన బీసీ నాయకులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా రజక సంఘం అధ్యక్షులు శివప్ప ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బీసీ నాయకులు కొట్టాల శ్రీరాములు, బీసీలు వివిధ వర్గాలుగా విడిపోయి ఐక్యత లేకుండా ఉన్నారని మొత్తం బీసీ వర్గాలు అందరూ ఏకమైతే రాజకీయంగా ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. రాజకీయ చైతన్యం కోసం బీసీల రాజ్యాధికారం కోసం రాజకీయంగా ఎదగడానికి రాష్ట్రస్థాయి నుంచి అన్ని జిల్లాల వారీగా కమిటీలు వేసి బలోపేతానికి కృషి చేయాలన్నారు. జనవరి మొదటి వారంలో జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో భారీగా బీసీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆ సభకు అన్ని బీసీ వర్గాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా బీసీ వర్గాలు అత్యధికంగా ఉన్నారన్నారు. బీసీలు అందరూ ఏకతాటిపై నిలబడి తమ సత్తా చాటాలన్నారు. ఏ పార్టీ అయితే బీసీలకు రాజకీయంగా తగిన గుర్తింపుని ఇస్తుందో వారికే మద్దతు తెలియజేస్తామన్నారు. మనలో ఐక్యత లేకపోవడం వల్ల అన్ని రాజకీయ పార్టీలు ఏవో చిన్న చిన్న పదవులు ఇస్తూ ఓటు బ్యాంకు గా మాత్రమే చూస్తున్నారన్నారు. రాజకీయంగా ఇంకా వెనుకబడి ఉన్నామని సాంఘికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే రాజకీయంగా ఎదిగి మన వానిని చట్టసభలలో వినిపించే నాయకులు అవసరం అన్నారు. అప్పుడే మన సమస్యలు పరిష్కారం అవుతాయి అన్నారు. బీసీలకు గుర్తింపునిచ్చిన పార్టీలకే బీసీ నాయకుల మద్దతు ఉంటుందని వారిని గెలిపించుకోవాల్సిన అవసరం బీసీ వర్గాల అందరి పైన ఉందన్నారు. బీసీ నాయకులు ప్రతి మండలానికి తిరిగి బీసీలను ఐక్యత చేయడానికి కమిటీలు వేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతెంద్ర, గౌరవ అధ్యక్షులు గఫూర్ సాబ్, ప్రధాన కార్యదర్శి పవన్ కళ్యాణ్, నాయకులు పెద్ద పోతుల రవీంద్ర, శ్రీనివాస్ నాయుడు, సుధాకర్, మహేష్, మేకల కేశప్ప, వాల్మీకి నరేష్, కేశినేని ఆదినారాయణ, సుబ్రహ్మణ్యం, లావణ్య, శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

**నల్లచెరువు, మేజర్ న్యూస్:**

మండల కేంద్రం లోని వ్యాపారవేత్త బాబు,రేఖ, సంతానం బిందు, చైతన్య ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ అయ్యప్పస్వామి పడి పూజ కార్యక్రమం గురుస్వామి మనోహర్ రెడ్డి నేతృత్వంలో ఘనంగా జరిగింది. మొదట గణపతి పూజనుండి, సకలదేవతలు సంకీర్తలతో పాటు శబరి గిరుషుని, అర్చనలు, అభిషేకాలుతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు.దూప దీప నైవేద్యాలు, పంచామృ తాలు సమర్పించారు. పూజా కార్యక్రమంలో మాలదారులు అశోక్, ఓబులేసు, వేణు, కేపి రామాంజనేయులుతో పాటు పలువురు భక్తాదులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి మంత్రి పెద్దిరెడ్డి భూమిపూజ

– పాల్గొన్న ఎమ్మెల్యేలు డాక్టర్ పివి సిద్ధారెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి





**నంబులపూలకుంట, మెజర్ న్యూస్ :** నంబులపూలకుంట మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి కొండ నందు అయ్యప్ప స్వామి నూతన ఆలయ నిర్మాణానికి గుడికి భూమి పూజ మంత్రి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి చేశారు. మంత్రితో పాటు కదిరి ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షు డు జగదీశ్వర్ రెడ్డి హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. అయ్యప్ప భక్తులు భూమి పూజ కార్య క్రమం నిర్వహిం చాలని మంత్రి స్వగృహానికి వెళ్లి ఆహ్వానించడంతో పెద్దిరెడ్డి భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు. సుమారు 20 లక్షలతో నిర్మించ బోతున్న అయ్యప్ప గుడికి సకల సౌకర్యా లు ఉండేటట్లు చూడాలని తెలిపారు. ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలిం చి సంతృప్తి వ్యక్తం చేశారు. అయ్యప్ప దీక్షను 41 రోజుల పాటు నియమ నిబం ధనలతో పాటించి అయ్యప్పని కొలుస్తూ ఆరాధించే భక్తులకు స్థానిక మండల కేంద్రం లో కూడా అయ్యప్ప గుడిని నిర్మించు కోవాలనే కోరిక తో సోలార్ నిధులతో గుడి నిర్మించుకోవడానికి వీలుకావడం ఎంతో శుభప్రదం అని తెలిపారు.

ఈ అయ్య ప్ప గుడి భూమి పూజ కార్యక్రమానికి మంత్రి వర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విచ్చేసి భూమి పూజ కార్యక్రమం నిర్వహిం చడం పట్ల మండల ప్రజలు అయ్యప్ప భక్తులు సంతోషం వ్యక్తపరిచారు. సోలార్ హబ్ లో భూమి కోల్పోయిన రైతులకు నేటికీ కొంతమందికి పరిహార మందట చాలా ఇబ్బం దులకు గురి అవుతు న్నారని, పరిహారమం దని పలువురు రైతు లు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గురుస్వామి రఘు నాథ స్వామి, వైఎస్ఆర్సిపి నాయ కులు, ప్రజాప్రతి నిధులు, అయ్యప్ప భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సమక్షంలో భారీగా చేరికలు



**తలుపుల, మేజర్ న్యూస్ :** తలుపుల మండల కేంద్రంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఆదివారం టిడిపి పార్టీకి చెందిన వివిధ యూనియన్లకు సంబంధించిన 200 కుటుంబాలు కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పి వి సిద్దారెడ్డి సమక్షంలో భారీ స్థాయిలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఎమ్మెల్యే పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండు వాను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ కార్య క్రమాలకు ఆకర్షితులై , అభిమానంతో నేడు తలుపుల నందు 200 కుటుంబాలకుపైగా యువత పెద్ద ఎత్తున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలకడం జరిగిం దన్నారు. జగనన్న సంక్షేమం, అభివృద్ధి రెండిటిని రెండు కళ్ళు గా భావించి రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు చేపట్టారని, గతంలో ఎన్నడూ కూడా చేపట్టి నటువంటి కార్యక్రమాలు జగనన్న నాయక త్వంలో అమలు పరిచార న్నారు. 2014లో చంద్రబాబు నాయుడు ప్రజలకు కల్లబొల్లి మాటలతో మభ్యపెట్టి అధికారం చేపట్టిన తర్వాత ప్రజ లను ఏ విధంగా మోసగించారో ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కూడా గౌరవం తో కళ్ళల్లో పెట్టుకుని చూసుకుంటామన్నారు. జగన్మోహన్ రెడ్డి ఏవైతే హామీ ఇచ్చారో వాటన్నిటిని కూడా అమలు పరిచిన నిజ మైన నాయకుడిగా పేరు తెచ్చుకున్నా రన్నారు.

జగనన్న నాయకత్వంలో లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ కూడా జగనన్నకు తోడుండాలని 2024 ఎన్నికలలో 175 స్థానా లకు 175 స్థానాలు గెలిపించుకుని జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్య మంత్రిగా మీ అందరి సహకారంతో చేసుకుంటామ న్నారు. ఇంత పెద్ద ఎత్తున పార్టీలోకి విచ్చేసిన ప్రతి ఒక్కరికి కూడా శుభాకాంక్షలు తెలియ జేస్తూ, ఈ కార్యక్రమా న్ని ఏర్పాటు చేసిన సేవాదళ్ జోనల్ ఇంచార్జ్ డీకే బాబుని, ఇందులకు సహకరిం చిన ప్రతి ఒక్కరిని పేరుపేరునా అభినందించారు. ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డికి గజమాల వేసి నాయ.కులు కార్యకర్తలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఫీ నాయక్, మండల కన్వీనర్ ఫయాజ్, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్ ఆర్సిపి నాయకులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా భక్త కనకదాస విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం..

– వందల సంఖ్యలో పాల్గొన్న కురుబ సంఘం కుల బాంధవులు



**ధర్మవరం టౌన్ న్యూస్:** పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్లో ఏర్పాటుచేసిన భక్త కనకదాస విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా కురుబ కుల బాంధవుల నడుమ ఘనంగా జరిగాయి. తొలుత కురుబ కుల బాంధవులు పట్టణములోని పలకూడలిలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గోరవయ్యలు నృత్యము, డప్పు వాయిద్యాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. తదుపరి ఈ ర్యాలీలో పట్టణంలోని కురుబగేరికి చెందిన నారాయణస్వామి "భక్త కనకదాస వేషధారణ" అందరిని ఆకట్టుకుంది. తదుపరి స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరా మిరెడ్డి, మాజీ మంత్రి పెనుకొండ ఎమ్మెల్యే శంకర నారాయణ, ఎంపీ గోరంట్ల మాధవ్ , కురవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు కలిసి భక్త కనకధాశ విగ్రహ ఆవిష్కరణ, శిలాఫలకాలమును ఆవిష్కరించారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ రాజకీయ ఉన్నతిలో కురబలంతా సంఘటితం కావాలని తెలిపారు. జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున కురబలు తరలిరావడం నాకెంతో సంతోషాన్ని ఐక్యమత్యాన్ని ప్రదర్శించగా ఉందని తెలిపారు. అనంతరం ప్రధాన కూడలి వద్ద భక్త కనకదాసు విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని కేటాయించిన ఎమ్మెల్యే కేతిరెడ్డికి కురుబ సంఘం వారు కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో కురుబ సామాజిక వర్గానికి మరిన్ని పదవులు అందేలా కృషి చేస్తామని తెలిపారు. అంతేకాకుండా కురుబలంతా సంగీతమై తమ సమస్యలను ఐకమత్యంతో పరిష్కరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. మున్సిపల్ వాణిజ్య సముదాయానికి వకీల్ పెద్దయ్య కాంప్లెక్స్ గా నామకరణం చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ధర్మవరం పట్టణానికి స్వర్గీయ వకీర్ పెద్దయ్య చేసిన సేవలకు గుర్తుగా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్య ప్రకాష్ బాబు, కురుబ సంఘం నాయకులు మాలగొండ్ల మల్లికార్జున, కురుబ సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున, గిరక నారాయణస్వామి, కోటి వెంకటేష్, గవ్వల బాబు, పాల సూరి, కాపాడమేశ్వరయ్య, కప్పల బలరాం, నెమలి ఈశ్వరయ్య, బండి ఉజ్జనప్ప, కప్పల బలరాం ,వందల సంఖ్యలో కురుబ కులబాంధవులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
నార్పల, కూడేరు, యల్లనూరు,
విడపనకల్లు, పుట్లూరు

## పట్టు చీరలకు ధర్మవరం ప్రసిద్ధి..

– కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**ధర్మవరం టౌన్ న్యూస్ :** ధర్మవరంపట్టు చీరలకు ప్రసిద్ధి అని, దేశవ్యాప్తంగా ధర్మవరం చీరలు ఎంతగానో ప్రసిద్ధి గాంచినవని, అలాంటి పట్టు చీరల షోరూమ్ ను తాను ప్రారంభించడం నాకెంతో సంతోషంగా ఉందని కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆదివారం సాంప్రదాయ పద్ధతిలో బట్టల షాపును కందికుంట వెంకటప్రసాద్ దంపతులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తదుపరి పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరంలో ఏళ్ల తరబడి చేనేత పరిశ్రమలు నమ్ముకుని జీవిస్తున్నారని, ఇటీవల చేనేత వ్యాపారస్తులపై దాడి జరగడం బాధాకరమని, ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా అసోసియేషన్ గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు. పట్టణ నడిబొడ్డున ఈ షోరూం ఉండడం జిల్లా ప్రజలకు ఎంతో అనుకూలంగా ఉంటుందని తెలిపారు. షోరూమ్ అధినేత గిర్రాజు రవి ఇప్పటికే చేనేత వ్యాపారస్తులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అనేక సమస్యలను పరిష్కరించడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందించారు. తదుపరి ధర్మవరం పట్టణ వ్యాపారస్తులు, గిర్రాజు రవి దంపతులు కందికుంట వెంకట ప్రసాద్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ చేనేత మహిళా అధ్యక్షురాలు జయశ్రీ, గడ్డం పార్థసారథి, గిర్రాజ్ నగేష్, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.






## దీర్ఘకాలిక పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి

### – ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉపాధ్యాయులకు దీర్ఘకాలికంగా నిలిచిపోయిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు డిమాండ్ చేశారు. ఆదివారం రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 5ఏళ్ళు పూర్తి కావస్తున్నప్పటికి ఏ ఒక్క విద్యా ఉపాధ్యాయ రంగ సమస్య తీరకపోగా కొత్త సమస్యలు కోకొల్లలుగా సృష్టిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు 10వ తేదీకి కూడా జీతాలు ఇవ్వడం లేదని, సీపీఎస్ రద్దు మాట మర్చి ఉపాధ్యాయ,ఉద్యోగుల ను మోసం చేశారని ధ్వజమెత్తారు. దీర్ఘకాలికంగా నిలిచిపోయిన పెండింగ్ బకాయిలును చెల్లించక పోగా ఉపాధ్యాయుల పట్ల కక్షపూరితంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ఏపీజీఎల్ ఐ, పీఎఫ్ రుణాలు చెల్లింపులు 6 నెలలుగా ఆగిపోయి దాచుకున్న సొమ్ము అవసరాలకు ఉపయోగపడుట లేదన్నారు.11వ పీఆర్సీ బకాయిల చెల్లింపులు ఎప్పుడు ఇస్తారో తెలియదన్నారు.ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఓపీఎస్ అమలు మర్చిపోయి ఎవరూ అడగని జీపీఎస్ ఇచ్చి ఉపాధ్యాయ, ఉద్యోగులను దగా చేశారన్నారు.ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు రాయల్ వెంకటేష్ సిరాజుద్దీన్అసోసియేట్ ప్రధాన కార్యదర్శి బి హానుమప్ప ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో జిల్లా సబ్ కమిటీ సభ్యులు బొమ్మయ్య, మోహన్ రెడ్డి, భాస్కర్ గాయత్రి, రామాంజనేయులు డేనియల్ రాష్ట్ర కౌన్సిలర్లు అంజలీ దేవీ ,రమణ చెన్నకేశవులు సర్దార్ వలి మంజునాథ్, ధనుంజయ, రామచంద్ర, నాయకులు వన్నప్ప చిదంబర్రెడ్డి, రవికుమార్ లక్ష్మీ నారాయణ శ్రీనివాస్ మురళి నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలర్పించైనా దళితుల ఇళ్ల స్థలాలను కాపాడుకుంటాం

### –అనంతపురములో దళిత సంఘాల ఆందోళనలు, వంటావార్పు
### – నేడు కలెక్టరేట్ ఎదుట వందలాది మందితో ధర్నా
### – ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీఅర్ దాస్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమంలో చనిపోయిన, కేసులు ఎదుర్కోన్న ద ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తల కోసం 2010లో అప్పటి ప్రభుత్వం కురుగుంట గ్రామ పంచాయతీలో ఇళ్ల స్థలాలు కేటాయిస్తే, ప్రస్తుతం కొందరు అధికార పార్టీ వారు ఆ స్థలాన్ని ఆక్రమించుకోవచడానికి చూస్తున్నారని...ప్రాణాలను అర్పించైనా దళితుల ఇళ్ల స్థలాలను కాపాడుకుంటామని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీఆర్ దాస్ హెచ్చరించారు. దళితుల ఇళ్ల స్థలాల ఆక్రమణపై ఆదివారం జిల్లాలో ఎమ్మార్పీఎస్, వివిధ దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు పోరాటాలు ఉధృతం చేశారు. నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వద్ద సీనియర్ నాయకులు కేపీ నారాయణస్వామి ఆధ్వర్యంలో దళిత సంఘాల నాయకులు నిరసన తెలిపారు. కురుగుంట గ్రామ పంచాయితీలోని దళితులకు కేటాయించిన ఇళ్ల స్థలాల్లోనే బీసీఆర్ దాస్ ఆధ్వర్యంలో దళితులు రెండురోజులుగా అక్కడే నిద్రిస్తూ ఆదివారం వంటావార్పు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీఆర్ దాస్ మాట్లాడుతూ అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామపంచాయతీలోని సర్వే నెంబర్ 41,41-3,41- 3బి లో 2010లో దాదాపు 279 మంది దళిత నాయకులకు, దళితులకు అప్పటి ప్రభుత్వం ఇళ్ల పట్టాలు కేటాయించగా ప్రస్తుతం ఆ భూమిలో దళితులు ఇళ్ల స్థలాల్లో గుడిసెలు వేసుకోకుండా కొందరు వైసిపి నాయకులు అధికారులు, పోలీసులు ద్వారా అడ్డుకొని, దళితులకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను



ఆక్రమించుకోవాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టులో కూడా దళితులకే అనుకూలంగా తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. దళితులకు సొంత ఇంటి స్థలం కూడా లేకుండా మానసిక క్షోభకు గురిచేస్తున్న వైసీపీ నాయకులపై ఎంతవరకైనా పోరాటం చేసి దళితుల ఇళ్ల స్థలాలను సాధించుకుంటామని బిసిఆర్ దాస్ హెచ్చరించారు. సోమవారం అనంతపురము కలెక్టరేట్ వద్ద వందలాది దళితులు తప్పెట్లతో నిరసన తెలుపుతామని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమాలల్లో పెద్ద ఎత్తున దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలపై జగన్ ఉక్కుపాదం మోపడం హేయం

### – నియోజక సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి

మడకశిర మేజర్ న్యూస్ : రాష్ట్రంలో అంగన్వాడీలపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉక్కు పాదం మోపడం హేయమైన చర్యని నియోజక వర్గసమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి అభివర్ణించారు. ఆదివారం పట్టణంలోని బాలాజీ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించమని ప్రజాస్వామ్యంగా పోరాటం చేస్తున్న అంగన్వాడీలపై కక్షగట్టి ఉక్కు పాదం మోపడం జగన్ రెడ్డికి నిరంకుశ పెట్టుబడి దారి విధానాలకు నిదర్శనం అని మండిపడ్డారు. అంగన్వాడీలు చేసిన తప్పేంటి? తనను మించిన మహిళల పక్షపాతి ఎవరూ లేరు అంటూ ఉక దంపుడు ఉపన్యాసాలు దంచి కొట్టే సీఎం జగన్మోహన్ రెడ్డి అంగన్వాడీలపై లాఠీచార్జ్ ,అక్రమ కేసులు , నిర్బంధనలు చేయవల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు . అంగన్వాడీ సెంటర్ల తలుపుల గోళ్ళా లను బద్దలు కొట్టే అధికారం సీఎం జగన్మోహన్ రెడ్డికి ఎవరిచ్చారు అని ఆ గ్రహం వ్యక్తం చేశారు . జగన్మోహన్ రెడ్డి నడుపుతుంది ప్రభుత్వమా లేక ప్రైవేటు సైన్యమా అని ప్రభుత్వం విరుచుకు పడ్డారు.తెలంగాణ కంటే ఎక్కువ జీతాలు ఇస్తానని మాయ మాటలు చెప్పి తీరా అధికారంలోకి రాగానే మాట తప్పిన సీఎం జగన్మోహన్ రెడ్డిని అంగన్వాడీలు ప్రశ్నించడం తప్పేల అవుతుందని అసహనం వ్యక్తం చేశారు . గత టిడిపి ప్రభుత్వం హయాంలో అంగన్వాడీలకు జీతాలు పెంచిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు . ఆశించిన స్థాయిలో బడ్జెట్ లేకున్నప్పటికీ చంద్రబాబు అంగన్వాడీలకు జీతాలు పెంచి అంగన్ వాడీల కు సంక్షేమం అందించి ఆరాధ్యుడైయా రన్నారు.2014 నాటికి అంగన్వాడీలు జీతం రూ 4 .200 కాగా రూ10,500 కు పెంచి, అంటే ఏకంగా 6,300 పెంచి వారికి ఆర్థికచేయుత అందించారని గుర్తుచేసారు .చంద్రబాబు కంటే ఎక్కువ బడ్జెట్ ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అంగన్వా డీలను మోసం చేసి కేవలం 1,000



రూపాయలు పెంచి చేతులుదులుపుకున్నారన్నారు . టిడిపి ప్రభుత్వ హయాంలో మానవ వికాస కేంద్రాలుగా పని చేసిన అంగన్వాడీ కేంద్రాలు , నేడు అసమర్థ పాలన జగన్ పాలన లో సమస్యల వలయంలో చిక్కుకొని విలవిలలాడుతున్నామని పేర్కోన్నారు. నాడు – నేడు కింద వేల కోట్లు ఖర్చుపెట్టి అంగన్వాడీ కేంద్రాలను ఆధునికరిస్తామని ఉదర గొట్టడంతోనే ఐదేళ్లు గడిపే సారని విమర్శించారు. అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం 26 వేలు రూపాయలు పెంచి ఇవ్వాల్సిన అవసరం వుందన్నారు. అదేవిధంగా సీనియార్టీ ప్రకారం వేతనాలు ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ , రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు .అంగన్వాడీల చేస్తున్న డిమాండ్ల సాధనకై చేస్తున్న ఆందోళనకు టిడిపి పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు .రానున్నది టిడిపి ప్రభుత్వమే చంద్రన్న ముఖ్యమంత్రి కాగానే అంగన్వాడీల డిమాండ్లు పరిష్కరిస్తామని వారి సంక్షేమానికి పూర్తి చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నామన్నారు . ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి , సత్య సాయి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడుమంజునాథ్ ,సర్పంచ్ బాలేపల్లి రాజు పాల్గొన్నారు.